
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



5

జయశంకర్ భూపాలపల్లి

ములుగు

మంగళవారం 13 ఆగస్టు 2024



శాయంపేట ఎంజేపీ పాఠశాలలో కిచెన్ పక్కనే వ్యర్థ పదార్థాలు



జనగామ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో తలుపులులేని మరుగుదొడ్లు

ఆంధ్రజ్యోతి ఫోకస్

అస్తవ్యస్త గురుకులాలు

- ఉమ్మడి వరంగల్ జిల్లాలో అధ్వానంగా పాఠశాలలు
- అద్దె భవనాలు, అరకొర వసతులతో సతమతం
- విద్యార్థులకు కానరాని కనీస సౌకర్యాలు
- చాలినన్ని మరుగుదొడ్లు లేక ఇబ్బందులు
- నాసిరకం భోజనంతో కడుపు మాడ్చుకుంటున్న వైనం
- ప్రహరీ లేక పురుగుల బారిన పడి రోగాలపాలు
- పేద విద్యార్థుల విద్యపై సర్కారు అశ్రద్ధ



ఫ్యాన్లు లేని నిద్రించే గది

ఉమ్మడి వరంగల్ జిల్లాలో గురుకుల పాఠశాల పరిస్థితి అత్యంత అధ్వానంగా ఉంది. కనీస సౌకర్యాలు మచ్చుకైనా కానరావడం లేదు. పేద విద్యార్థులు అధికంగా చదువుకునే ఈ గురుకులాలపై ప్రభుత్వం అంతగా శ్రద్ధపెట్టడం లేదు. కొన్ని సొంత భవనాల్లో నడుస్తుండగా, మరికొన్ని అద్దె భవనాల్లో అరకొర వసతుల మధ్య కూనారిల్లుతున్నాయి. తాగునీటి వసతి లేదు. మరుగుదొడ్లు చాలినన్ని లేవు. ఉన్నవాటికి తలుపులు సరిగా లేవు. కొన్నిటికీ అసలు తలుపులే లేవు. పరిశుభ్రత కానరావడం లేదు. పాఠశాలల ఆవరణలో పిచ్చిమొక్కలు దట్టంగా పెరిగి చిట్టడివిని తలపింపచేస్తున్నాయి. ఏజెన్సీ ప్రాంతాల్లో గురుకుల పాఠశాలల చుట్టూ ప్రహరీగోడలు లేక విద్యార్థులు విషపురుగుల కాటుకు గురవుతున్నారు. భోజనం నాణ్యతగా ఉండడం లేదు. కలుషిత ఆహారంవల్ల విద్యార్థులు తరుచూ అస్వస్థతకు గురవుతున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో గురుకుల పాఠశాలల దుస్థితిపై రౌండప్

ఉమ్మడి వరంగల్ జిల్లాలో వందకు పైగా గురుకులాలు ఉన్నాయి. తెలంగాణ రాష్ట్ర గురుకుల విద్యాలయాలు (టీఎస్ఆర్ఈఐ), తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు (టీఎస్ఎస్ డబ్ల్యుఆర్ఈఐ), తెలంగాణ రాష్ట్ర గిరిజన ఆశ్రమ పాఠశాలలు (టీఎస్‌టీడబ్ల్యుఆర్ఈఐ), గిరిజన ఆశ్రమ పాఠశాలలు (టీడబ్ల్యు ఆశ్రమ) మహాత్మాజ్యోతిబాపూలే విద్యాలయాలు (ఎంజేపీఐ), మైనారిటీ సంక్షేమ గురుకుల పాఠశాలలు (ఎండబ్ల్యుఆర్ఐ) కస్తూర్బా గురుకుల పాఠశాలలు (కేఆర్ఐ) వీటిలో ఉన్నాయి. హనుమకొండ జిల్లాలో 22, వరంగల్ జిల్లాలో 26, ములుగు జిల్లాలో 9, మహబూబాబాద్ జిల్లాలో 39, జనగామ జిల్లాలో 16, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 6 గురుకుల పాఠశాలలు ఉన్నాయి. వీటిలో 52వేల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు.

గురుకులాలు

హనుమకొండ, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి):

ఉమ్మడి వరంగల్ జిల్లాలో అనేక గురుకులాలు అరకొర వసతులతో అవస్థలు పడుతున్నాయి. చాలా గురుకులాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. వాటిలో సరైన సౌకర్యాలు లేవు. ప్రహరీగోడలు, సరిపడా మరుగుదొడ్లు, స్నానపు గదులు లేకపోవడంతో విద్యార్థులు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొత్తగా నిర్మించిన గురుకుల భవనాలకు ప్రహరీలు నిర్మించడంపై శ్రద్ధ చూపించడం లేదు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం, ఉన్నత విద్యను అందించడానికి ఈ గురుకులాలను ఏర్పాటు చేయగా ఆ లక్ష్యం నెరవేడం లేదు. మెనూ ప్రకారం ఎక్కడా భోజనం వడ్డించడం లేదు. గురుకులాల్లో రోజూ ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, రాత్రి డిన్నర్‌లో బలవర్ధకమైన ఆహారం అందించాలి. కానీ ఎక్కడా అమలు కావడం లేదు. వారానికి నాలుగు రోజులు గుడ్లు, ఒక రోజు చికెన్, నెలకొకసారి రెండోవారం మటన్ వడ్డించాలి. కూరగాయలు కూడా నాణ్యమైనవి అందించాలి. ఉదయం టిఫిన్ సమయంలో బూస్ట్ కలిపిన పాలు అందించాలి. కానీ ఎక్కడా ఆ విధంగా చేయడం లేదు. మధ్యాహ్నం భోజనంలో ఒక కర్రీ, సాంబార్, పప్పు మాత్రమే అందిస్తున్నారు. అది కూడా ఏ మాత్రం నాణ్యత లేకపోవడంతో విద్యార్థులు అర్ధాకలితో ఇబ్బందులు పడుతున్నారు. టిఫిన్ కూడా రోజూ ఒక రకం పెట్టాలి. కానీ ఏది తక్కువ ధర ఉంటుందో వాటినే అందిస్తున్నారు. వంట సరిగా చేయనివారిని మార్చాలని సూచిస్తున్నప్పటికీ ప్రిన్సిపాళ్ల దయతో వారినే కొనసాగిస్తున్నారు. కొన్ని గురుకులాల్లో పాడైన కూరగాయలు, మధ్యాహ్నం మిగిలిన పప్పుతో రాత్రికి సాంబార్ చేస్తున్నారని సమాచారం. నిల్వ ఉంచిన కూరలు తిని విద్యార్థులు తరుచూ అస్వస్థతకు గురవుతున్నారు.

హనుమకొండ జిల్లా

హనుమకొండ జిల్లాలో 22 గురుకుల పాఠశాలలు ఉన్నాయి. హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని కస్తూర్బా పాఠశాల, కళాశాలలో విద్యార్థులకు సరిపడా మరుగుదొడ్లు లేరు 450మంది విద్యార్థులకు పది మరుగుదొడ్లే ఉన్నాయి. కొత్త భవనం నిర్మాణంలో ఉన్నది. ఎల్కతుర్తి మండలంలోని కస్తూర్బా పాఠశాలలో డార్మెట్రీలు లేవు. చాలినన్ని గదులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. భవనం ఫ్లోరింగ్ దెబ్బతిన్నది. పాఠశాల పక్కనే అడవి ఉండడంతో పాములు, తేళ్లు లోపలికి వస్తున్నాయి. శాయంపేట మండల కేంద్రంలోని ఎంజేపీ బాలుర పాఠశాల కిచెన్ పక్కనే వ్యర్థపదార్థాలను పారవేస్తుండడంతో కుళ్లి కంపుకొడుతోంది. ఆత్మకూరు మండల కేంద్రంలోని ఎంజేపీ పాఠశాల ప్రైవేటు భవనంలో కొనసాగుతోంది. కనీస వసతుల్లేవు. భవనానికి కిటికీలు లేవు. తాగునీటి సౌకర్యం సరిగా లేదు. కోతుల బెడద అధికంగా ఉంది. ఈ పాఠశాలకు గ్రౌండ్ లేదు. పరిసరాలు పరిశుభ్రంగా లేక దోమలు స్వైర్యవిహారం చేస్తున్నాయి. పాఠశాల నూతన భవనం అసంపూర్తిగా ఉంది.



అశోక్‌నగర్ కస్తూర్బా పాఠశాలలో పనిచేయని సోలార్ వాటర్ హీటర్


వరంగల్ జిల్లా

వరంగల్ జిల్లాలో అన్ని రకాల గురుకులాలు కలిపి 26 ఉన్నాయి. ఖానాపురం మండలంలోని అశోక్‌నగర్ గిరిజన సైనిక పాఠశాలలో పాఠశాల ఆవరణలో అంతర్గతంగా సీసీ రోడ్లు లేకపోవడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలంలో డైనింగ్ హాల్‌కు వెళ్లడానికి విద్యార్థులు బురదలో నడుచుకుంటూ వెళ్తున్నారు. పాఠశాల చుట్టూ పూర్తిస్థాయిలో ప్రహరీగోడ లేకపోవడంతో విద్యార్థులకు రక్షణ కొరవడింది. 680మంది విద్యార్థులున్నా.. పాఠశాలలో జనరేటర్ సౌకర్యం లేకపోవడంతో రాత్రివేళలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విద్యాసంవత్సరంలో విద్యార్థులకు యూనిఫామ్స్, దుప్పట్లు ఇప్పటి వరకు సరఫరా చేయలేదు. కస్తూర్బా గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు సరిపడా తరగతి గదులు, డార్మెటరీ లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలలో సోలార్ వాటర్ హీటర్ పనిచేయకపోవడంతో విద్యార్థులు చన్నీళ్ల స్నానం చేస్తున్నారు. నర్సంపేట డివిజన్‌లో 26 బీసీ, ఎస్సీ, ఎస్టీ బాలికలు, బాలుర వసతిగృహాలు, గురుకులాలు, మోడల్ స్కూల్స్ ఉన్నాయి. ఇందులో ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్, ఎస్టీ కళాశాల హాస్టల్, ఎస్సీ, బీసీ, ఎస్టీ బాలికల కళాశాల హాస్టల్, ఎస్సీ బాలుర కళాశాల హాస్టల్, మైనారిటీ గురుకులం, మహేశ్వరంలోని అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్‌కు నల్లబెల్లి మండలం మూడుచెక్కలపల్లె ఆశ్రమ కళాశాల హాస్టల్, చెన్నారావుపేట, దుగ్గొండి మం డలాలకు చెందిన సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు లేక నర్సంపేట పట్టణంలో అద్దె భవనాల్లో కొనసాగిస్తున్నారు. విద్యార్థుల సంఖ్యకు సరిపడా మరుగుదొడ్లు, స్నానపుగదులు లేకపోవడం విద్యార్థులు ఇబ్బందులు

మిగతా 7వ పేజీలో..



గదులు సరిపడా లేకపోవడంతో వరండాలోనే బెడ్లను ఏర్పాటు చేసిన దృశ్యం



బండారుపల్లి గురుకులంలో నీటి కష్టాలు

రూ.400కోట్లతో ములుగు జిల్లా అభివృద్ధి

త్వరలోనే ట్రైబల్ వర్సిటీ, వైద్యకళాశాల తరగతులు

జిల్లా కలెక్టర్ దివాకర




టీఎస్.దివాకర - ములుగు జిల్లా కలెక్టర్

ములుగు కలెక్టరేట్, ఆగస్టు 12: ములుగు జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాల కోసం ప్రభుత్వం రూ.400కోట్లను మంజూరు చేసిందని, ఆయా పనులకు టెండర్ ప్రక్రియ కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ టీఎస్.దివాకర అన్నారు. సోమవారం సాయంత్రం ఆయన కాన్ఫరెన్స్ హాల్‌లో విలేకరులతో చిట్‌చాట్ జరిపారు. జిల్లా సమగ్రాభివృద్ధికి అధికారయంత్రాంగం కృషి చేస్తుందన్నారు. ములుగు పట్టణ సుందరీకరణ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అంతర్గత రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరు స్తున్నామన్నారు. ప్రతిష్టాత్మక జాతీయ గిరిజన విశ్వవిద్యాలయం, వైద్యకళాశాలల్లో ఈ విద్యాసంవత్సరం నుంచే తరగతులు ప్రారంభమవుతాయని వెల్లడించారు. యూనివర్సిటీ స్థలం చుట్టూ హద్దురాళ్ల ఏర్పాటు పూర్తయిందన్నారు. ట్రైబల్‌వర్సిటీ పనులపై త్వరలో శుభవార్త వచ్చే అవకాశముందని తెలిపారు. సమీకృత కలెక్టరేట్ నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామన్నారు. జిల్లాకేంద్రంలో మోడల్ బస్టాండు, ఏటూరునాగారంలో డిపో ఏర్పాటుకు మంత్రి సీతక్క సూచనల మేరకు చర్యలను ముమ్మరం చేశామని చెప్పారు. ప్రజాసమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని క్షేత్రస్థాయిలో పరిష్కరించేలా అధికారులకు సూచనలు చేశామన్నారు. రైతుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.

ప్రజావాణి వినతులపై సత్వరమే స్పందించాలి

- భూపాలపల్లి కలెక్టర్ రాహుల్‌శర్మ



ప్రజావాణిలో ప్రజల సమస్యలు వింటున్న కలెక్టర్ రాహుల్‌శర్మ

భూపాలపల్లి కలెక్టరేట్, ఆగస్టు 12: ప్రజల నుంచి వచ్చే వినతులను జవాబుదారితనంతో పరిష్కరించాలని కలెక్టర్ రాహుల్‌శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్ రాహుల్‌శర్మ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండల స్థాయిలో ప్రజావాణి నిర్వహిస్తున్నామని మండల పరిధిలో పరిష్కారం అయ్యే సమస్యలను తహసీల్దార్ కార్యాలయంలోనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రజావాణిలో మొత్తం 48 దరఖాస్తులు వచ్చాయి. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈవో విజయలక్ష్మీ పాల్గొన్నారు.

కాళేశ్వరంలో భక్తుల సందడి

- భారీ ఎత్తున తరలివచ్చిన భక్తులు



కాళేశ్వరం ముక్తీశ్వరస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

మహదేవపూర్, ఆగస్టు 12 : మహదేవపూర్ మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వర ముక్తీశ్వరస్వామి ఆలయంలో సోమవారం శివుడికి ప్రీతికరమైన వారం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఉదయం నుంచే భక్తులు శ్రావణ స్నానాలు గోదావరిలో ఆచరించి గోదావరి మాతకు పూజలు నిర్వహించారు. అనంతరం కాళేశ్వర ముక్తీశ్వరస్వామిని దర్శించుకుని అభిషేకాలతో పాటు మహారుద్రాభిషేకాలు, కుంకుమపూజలు, శుభానం దదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు, సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు చేశారు.

ఇరువురు మావోయిస్టుల లొంగుబాటు

వివరాలు వెల్లడించిన ములుగు ఎస్పీ



లొంగిపోయిన మావోయిస్టులతో ఎస్పీ, ఓఎస్డీ, డీఎస్పీ

ములుగు, ఆగస్టు 12: సీపీఐ(ఎంఎల్) మావోయిస్టు పార్టీకి చెందిన ఇద్దరు దళసభ్యులు సోమవారం ములుగు జిల్లా ఎస్పీ శబరీశ్ ఎదుట లొంగిపోయారు. ఒడిశా రాష్ట్రానికి చెందిన మాజీ మావోయిస్టు అన్నెం చందర్‌రావు అనే వ్యక్తితో ఫేస్‌బుక్‌లో ఏర్పడ్డ పరిచయం ద్వారా అజ్ఞాతంలోకి వెళ్లినట్లు ఎస్పీ తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఆయన మీడియాకు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బాపట్ల జిల్లా వేటపాలెం మండలం రెడ్లపాలెం గ్రామానికి చెందిన దుడ్ల తేజఅమర్‌నాథ్‌రెడ్డి అలియాస్ అర్జున్ మేనమామ నాయుడు నాగార్జున మావోయిస్టు పార్టీ నల్లమల అటవీప్రాంతంలో ఏసీఎంగా పనిచేసి 2008లో అరెస్టయ్యాడు. ఆయన ప్రభావంతో మావోయిస్టు భావజాలానికి ఆకర్షితుడైన అమర్‌నాథ్‌రెడ్డి 2021లో దళాన్ని కలిసి కొంతకాలం కొరియర్ పనిచేశారు. 2022 డిసెంబర్‌లో పూర్తిస్థాయి దళసభ్యుడిగా మారి అజ్ఞాతంలోకి వెళ్లాడు. పార్టీ అతడికి 8ఎంఎం రైఫిల్‌ను ఇచ్చింది. 2024లో ఈసీఎంగా పదోన్నతి పొందాడు. ప్రస్తుతం మావోయిస్టు నేత కొయ్యడ సాంబయ్య అయాస్ ఆజాద్ రక్షణదళ సభ్యుడిగా కొనసాగుతున్నాడు. సత్యసాయి జిల్లా చెన్నెకొత్తపల్లి మండలం వెర్రంపల్లి గ్రామానికి చెందిన గాలి నారాయణరెడ్డి అలియాస్ రాజ్‌కుమార్ తెలంగాణ రాష్ట్రంలోని జడ్చర్ల ఎలక్ట్రికల్ బస్ గ్యారేజీలో పనిచేస్తున్న క్రమంలో 2020 సెప్టెంబరులో మావోయిస్టు పార్టీలో చేరాడు. కొంతకాలం కొరియర్‌గా పనిచేసిన ఆయన దళానికి కిరాణా సామగ్రిని అందించేవాడు. 2023 జనవరిలో ఏపీలోని ఎటపాక పోలీసుల చేత అరెస్టయిన నారాయణరెడ్డి ఈ ఏడాది బెయిల్‌పై విడుదలయ్యాడు. మార్చి 3న అమర్‌నాథ్‌రెడ్డితో ఏర్పడ్డ పరిచయంతో మళ్లీ దళంబాట పట్టాడు. ఈ ఇద్దరూ కూడా ఎటువంటి నేరాలలో పాల్గొనలేదని, పార్టీ విస్తరణ, కొత్త కమిటీల నిర్మాణంలో భాగస్వాములుగా ఉన్నారని ఎస్పీ శబరీశ్ తెలిపారు.

అమర్‌నాథ్‌రెడ్డి పై రూ.4లక్షలు, నారాయణరెడ్డిపై రూ.లక్ష రివార్డు ఉన్నదని, లొంగిపోయిన వారికి పునరావాసం కింద ఆ మొత్తాన్ని అందజేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డీ మహేష్ గీతే, డీఎస్పీ రవీందర్ పాల్గొన్నారు.

భార్య కాపురానికి రావడం లేదని ఘాతుకం

అత్తామామలపై అల్లుడి దాడి

మామ మృతి, అత్త పరిస్థితి విషమం



మృతుడు రాజనర్సయ్య

మంగపేట, ఆగస్టు 12: భార్య కాపురానికి రాకపోవడానికి అత్తామామలే కారణమని భావించిన అల్లుడు.. వారిపై కర్రతో దాడిచేశాడు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడ్డ మామ మృతిచెందగా, అత్త ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతోంది. స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ములుగు జిల్లా మంగపేట మండలం నీలాద్రిపేటకు చెందిన నర్సమ్మ-రాజనర్సయ్య దంపతుల రెండో కుమార్తె స్వప్నను ఇదే గ్రామానికి చెందిన రామకృష్ణకు ఇచ్చి కొన్నేళ్ల కిందట వివాహం జరిపించారు. ఆ క్రమంలోనే 20 గుంటల భూమిని ఇచ్చేందుకు ఒప్పుకున్నారు. రామకృష్ణకు వేరే మహిళతో వివాహేతర సంబంధం ఉండడం, మద్యం సేవించి పనిచేయకపోవడంతో అతడి మామ ఒప్పుకున్న భూమిని ఇవ్వలేదు. రామకృష్ణ వేధింపులు భరించలేక స్వప్న కొద్దిరోజుల కిందట తన ఇద్దరు కొడుకులతో కలిసి తల్లిగారింటికి వచ్చి ఇక్కడే ఉంటోంది. ఆదివారం రాత్రి గ్రామంలోని కిరాణా దుకాణం వద్దకు వెళ్లిన స్వప్నను తనతో కాపురానికి రావాలని రామకృష్ణ ఒత్తిడి తెచ్చాడు. ఇందుకు స్వప్న ఒప్పుకోకపోవడంతో ఇద్దరి మధ్య గొడవ జరగగా ఆమె తల్లిదండ్రులు రాజనర్సయ్య, నర్సమ్మ అక్కడికి వచ్చారు. మీ కారణంగానే తన భార్య తనతో రావడం లేదంటూ రామకృష్ణ వారిపై కర్ర తో దాడిచేశారు. తీవ్రగాయాల పాలైన వారిని ములుగు ఏరిరియా వైద్యశాలకు తరలిస్తుండగా మార్గమధ్యలో రాజనర్సయ్య మృతిచెందాడు. నర్సమ్మను ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదుచేసిన ఏటూరునాగారం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజా సేవే లక్ష్యంగా పనిచేయాలి



టీజీపీఎస్సీ ఫలితాల్లో ఉద్యోగాలు సాధించిన యువతను సన్మానిస్తున్న ఎమ్మెల్యే జీఎస్సార్

చిట్యాల, ఆగస్టు 12: తల్లిదండ్రుల కష్టాలను చూసి, ఇష్టంతో చదివి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన ప్రతీ ఒక్కరు ప్రజాసేవే లక్ష్యంగా పని చేయాలని భూపాలపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండలంలోని కాల్వపల్లి, జడల్‌పేట, చిట్యాల, చింత కుంటరామయ్యపల్లి, జూకల్లు, చల్లగరిగ గ్రామాలకు చెందిన పులి నవీన్‌రెడ్డి, మేరుగు కరిష్మా, దొర్ల మానస, మిన్నారపు అనూష, బుర్ర రోహిత్, గూడెపు వర్షిత, పుట్టపాక నిరంజన్, కర్రె అవినాష్, టేకుమట్ల మండలం సుబ్బక్కపల్లికి చెందిన జంగిటి నరేష్, రామకృష్ణాపురం(వీ)కి చెందిన కట్ల అరుణ టీజీపీఎస్సీ ఫలితాల్లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లుగా ఉద్యోగాలు సాధించారు. కాగా సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారిని సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో టేకుమట్ల మాజీ జడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి మధువంశీకృష్ణ, ఉద్యోగాలు సాదించిన యువత తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సమర్థవంతంగా పని చేసి ప్రజల మన్ననలు పొందాలి

- భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే

కృష్ణకాలనీ (భూపాలపల్లి), ఆగస్టు 12: పోలీసులు సమర్థవంతంగా పని చేసి ప్రజల మన్ననలను పొందాలని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజాదివాస్ కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 17 ఫిర్యాదులను స్వీకరించారు. సంబంధిత పోలీస్‌స్టేషన్ అధికారులక ఫోన్ చేసి మాట్లాడారు. ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని, విధుల్లో అలసత్వం వహించవద్దన్నారు. సంఘ వ్యతిరేక చర్యలకు పాల్పడేవారి పట్ల చట్టపరంగా కఠినంగా వ్యవహరించాలని ఎస్పీ సూచించారు.

రుణమాఫీ లబ్ధిదారులకు కొత్త రుణాలు ఇవ్వండి..

టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు

హనుమకొండ సిటీ, ఆగస్టు 12: రుణమాఫీ పొందిన లబ్ధిదారులకు నూతనంగా పంట రుణాలు కల్పించాలని డీసీసీ బ్యాంక్ మేనేజర్లను టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు ఆదేశించారు. సోమవారం హనుమకొండ నక్కలగుట్టలోని డీసీసీబీ ప్రధాన కార్యాలయంలో మేనేజర్లతో ఆయన సమీక్ష జరిపారు. పీఏసీఎస్‌లను సందర్శించి రుణమాఫీ పొందిన రైతులకు వీలైనంత త్వరగా కొత్తగా రుణాల అర్హులను గుర్తించాలని సూచించారు. వర్షాకాల పంటల సాగుకు కొత్తగా మంజూరు చేసే రుణాలు ఉపయుక్తంగా ఉంటాయన్నారు. ఆధార్ కార్డులో తప్పుడు నమోదుల కారణంగా రుణమాఫీ పొందడంలో రైతులకు ఇబ్బందులు కలుగుతున్నట్లు పేర్కొన్నారు. దీనిని గుర్తించి వెంటనే పరిష్కార చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్హులైన రైతుల రుణాల వివరాలను ప్రభుత్వానికి సమర్పించడంలో అలసత్వం ప్రదర్శించిన పీఏసీఎస్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని బ్యాంకు అధికారులను ఆదేశించారు. వ్యవసాయేతర పంట రుణాలు, డిపాజిట్లు తదితర అంశాలపై రవీందర్‌రావు సమీక్ష జరిపి బ్యాంక్ మేనేజర్లకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో సీఈవో వజీర్‌సుల్తాన్, డీజీఎం అశోక్, ఏజీఎంలు మధు, స్రవంతి, కృష్ణమోహన్, రాజుతో పాటు వివిధ శాఖల బ్యాంక్ మేనేజర్లు పాల్గొన్నారు.



బ్యాంక్ మేనేజర్ల సమావేశంలో మాట్లాడుతున్న టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు

సెల్ దొంగతనాలను అరికట్టడానికి పోర్టల్

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



ఫోన్ మహిళకు అందిస్తున్న సీపీ

వరంగల్ క్రైం, ఆగస్టు 12: సెల్‌ఫోన్ల దొంగతనాలను అరికట్టడానికి డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలీ కమ్యూనికేషన్ సీఇఐఆర్ పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకువచ్చిందని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. సోమవారం కమిషనరేట్‌లో సీసీఎస్ పోలీసులు సెల్‌ఫోన్ రికవరీ మేళాను నిర్వహించారు. రికవరీ చేసిన ఫోన్‌లను పోగొట్టుకున్న యజమానులకు సీపీ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ.. దొంగతనం కాని, పోగొట్టుకున్న సెల్‌ఫోన్ల ఆచూకీ కోసం సీసీఎస్‌తో పాటు ప్రతీ స్టేషన్‌లో ప్రత్యేక విభాగం ఏర్పాటు చేశామన్నారు. కమిషనరేట్ పరిధిలో 7,022 సీఇఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయగా ఇందులో 4,028 ఫోన్లను గుర్తించి 2527 స్వాధీనం చేసుకుని యజమానులకు అందించినట్లు తెలిపారు. వారంరోజుల్లోనే 150 ఫోన్లను సీసీఎస్ పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎవరైనా ఫోన్ పోగొట్టుకుంటే పోర్టల్‌ను వినియోగించుకోవాలని సీపీ సూచించారు. ఈ కార్యక్రమంలో సీసీఎస్ సీఐ అబ్బయ్య, ఏఎస్ఐ గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

19 నుంచి కేయూ న్యాయశాస్త్ర సెమిస్టర్ పరీక్షలు

కేయూ క్యాంపస్, ఆగస్టు 12: కాకతీయ యూనివర్సిటీ న్యాయశాస్త్ర విభాగం మూడేళ్లు, ఐదేళ్ల కోర్సుల సెమిస్టర్ పరీక్షలు ఆగస్టు 19 నుంచి నిర్వహిస్తామని కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ శ్రీరామోజు నరసింహచారి, అదనపు పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ బి.నాగరాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. న్యాయశాస్త్రం మూడేళ్ల కోర్సుల్లో 4, 6వ సెమిస్టర్, న్యాయశాస్త్రం ఐదేళ్ల కోర్సుల్లో 8, 10వ సెమిస్టర్ పరీక్షలు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతాయని వెల్లడించారు. ఇతర వివరాలకు కళాశాలలోనూ, వర్సిటీ వెబ్‌సైట్‌లోనూ సంప్రదించాలని వర్సిటీ పరీక్షల నియంత్రణాధికారులు తెలిపారు.

అలాగే ఎల్‌ఎల్‌బీ మూడేళ్ల 4వ సెమిస్టర్ పరీక్షలు ఆగస్టు 20, 22, 24,, 27, 29 తేదీల్లో, ఎల్‌ఎల్‌బీ మూడేళ్ల సెమిస్టర్ పరీక్షలు ఆగస్టు 19, 21, 23 తేదీల్లో, ఎల్‌ఎల్‌బీ ఐదేళ్ల 8వ సెమిస్టర్ పరీక్షలు ఆగస్టు 20, 22, 24, 27, 29 తేదీల్లో, ఎల్‌ఎల్‌బీ ఐదేళ్ల 10వ సెమిస్టర్ పరీక్షలు ఆగస్టు 19, 21, 23 తేదీల్లో జరుగుతాయని తెలిపారు.

సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | ఫోరం మాల్ - కూకట్‌పల్లి | ఆర్.కె. - బంజారాహిల్స్ | ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | గలేరియా - పంజాగుట్ట | ఐకాన్ - హైటెక్‌సిటీ | పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
ప్రెస్టేజ్ మాల్ - గచ్చిబౌలి | అట్రియమ్ - గచ్చిబౌలి | ఎస్2 సోమ - మల్లాపూర్ | మంజీరామాల్ - కూకట్‌పల్లి | సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | మంత్రామాల్ - అత్తాపూర్ | సుధా - శాలిబండ | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | ఎం.పి మాల్ - కాచిగూడ | జిఎస్ఎమ్ - మదీనగూడ | వెర్టెక్స్ సత్య - కవాడిగూడ | అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం | సినీ ప్లానెట్ - కొంపల్లి | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ | ఏషియన్ రాధిక - కాప్రా | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి | మిరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ | మిరజ్ సినిమాస్ - బాలానగర్
మిరజ్ సినిమాస్ - చందానగర్ | సినీటౌన్ - మియాపూర్ | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి | మూవీటైమ్ - అమీర్‌పేట | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి | స్కైమాల్ - సనత్‌నగర్
టివోలి - సికింద్రాబాద్ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ | షా షహెన్‌షా - చింతల్ | మూవీమ్యాక్స్ - మౌలాలి | జె.పి.సినిమాస్ - చందానగర్ | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | ఫోరం మాల్ - కూకట్‌పల్లి | ఆర్.కె. - బంజారాహిల్స్ | ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | గలేరియా - పంజాగుట్ట | ఐకాన్ - హైటెక్‌సిటీ | పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
ప్రెస్టేజ్ మాల్ - గచ్చిబౌలి | అట్రియమ్ - గచ్చిబౌలి | ఎస్2 సోమ - మల్లాపూర్ | మంజీరామాల్ - కూకట్‌పల్లి | సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | మంత్రామాల్ - అత్తాపూర్ | సుధా - శాలిబండ | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | ఎం.పి మాల్ - కాచిగూడ | జిఎస్ఎమ్ - మదీనగూడ | వెర్టెక్స్ సత్య - కవాడిగూడ | అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం | సినీ ప్లానెట్ - కొంపల్లి | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ | ఏషియన్ రాధిక - కాప్రా | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి | మిరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ | మిరజ్ సినిమాస్ - బాలానగర్
మిరజ్ సినిమాస్ - చందానగర్ | సినీటౌన్ - మియాపూర్ | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి | మూవీటైమ్ - అమీర్‌పేట | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి | స్కైమాల్ - సనత్‌నగర్
టివోలి - సికింద్రాబాద్ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ | షా షహెన్‌షా - చింతల్ | మూవీమ్యాక్స్ - మౌలాలి | జె.పి.సినిమాస్ - చందానగర్ | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

బాలికపై అత్యాచారయత్నానికి పాల్పడిన వ్యక్తికి పదేళ్ల జైలు శిక్ష, జరిమానా

వరంగల్ లీగల్, ఆగస్టు 12: ఐదేళ్ల బాలికపై అత్యాచారయత్నానికి పాల్పడిన వ్యక్తికి పదేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.వెయ్యి జరిమానా విధిస్తూ వరంగల్ జిల్లా మొదటి అదనపు సెషన్స్ జడ్జ్ కం పోక్సో కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి ప్రేమలతారెడ్డి సోమవారం తీర్పు చెప్పారు. అలాగే బాధితురాలికి రూ.లక్ష నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని ఆదేశించారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి. వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఖాదర్‌పేటకు చెందిన ఐదేళ్ల బాలిక.. తన తల్లితోపాటు వ్యవసాయ భూమి వద్దకు వెళ్లింది. ఈ క్రమంలో అదే గ్రామానికి చెందిన కొనకటి రఘుపతి జామపండ్లు తినిపిస్తానని పక్కకు తీసుకెళ్లి అత్యాచారయత్నానికి పాల్పడినట్లు బాలిక తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు నిందితుడిపై పోక్సో చట్టం ప్రకారం కేసు నమోదు చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. కేసు విచారణలో నేరం రుజువైనందున నిందితుడు రఘుపతికి పదేళ్ల జైలు శిక్ష, రూ.వెయ్యి జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు వెలువరించారు. కోర్టు పీసీ పి.సురేందర్ సాక్షులను ప్రవేశపెట్టగా దర్యాప్తు అధికారులుగా ఎస్సైలు కోట మహేందర్‌రెడ్డి, జి.అరుణ్ వ్యవహరించారు. భరోసా లీగల్ అధికారి సీహెచ్ నీరజ కేసు విచారణలో సహకరించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ మర్రి వాసుదేవరెడ్డి కేసు వాదించారు.

ప్రయాణికుడి ప్రాణాలు కాపాడిన డ్రైవర్

అభినందించిన ఆర్టీసీ ఎం.డి సజ్జనార్

బాలసముద్రం, ఆగస్టు 12: హైదరాబాద్ ఉప్పల్ నుంచి డిలక్స్ బస్సులో హనుమకొండకు వస్తున్న ప్రయాణికుడికి మూర్ఛరావడంతో డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించిన డ్రైవర్ ప్రయాణికుడి ప్రాణాలు కాపాడడు. దీంతో ఆర్టీసీ ఎం.డి. సజ్జనార్ డ్రైవర్‌కు సోమవారం అభినందనలు తెలిపారు. వరంగల్-2డిపోలో డ్రైవర్‌గా పని చేస్తున్న బి.వెంకన్న హైదరాబాద్ ఉప్పల్- హనుమకొండకు బస్సు సర్వీసు నడుపుతున్నాడు. ఈ క్రమంలో సోమవారం ఉప్పల్ నుంచి హనుమకొండకు వస్తున్న క్రమంలో బస్సులో ఉన్న ప్రయాణికుడికి ఒక్కసారిగా మూర్ఛ రావడంతో తోటి ప్రయాణికులు అంబులెన్స్‌కు సమాచారం అందించారు. అంబులెన్స్ అరగంట సమయం పడుతుందని చెప్పడంతో ఘట్‌కేసర్ నుంచి బీబీనగర్ వరకు డ్రైవర్ బస్సును వేగంగా తీసుకువచ్చి ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకుపోయినట్లు తెలిపారు. ప్రయాణికుడికి సమయానికి వైద్యం అందించడంతో ప్రయాణికుడు సురక్షితంగా ఉన్నట్లు తెలిపారు. కాగా, బస్సులో ఉన్న ఓ ప్రయాణికుడు ట్విట్టర్‌లో ఆర్టీసీ ఎం.డి. సజ్జనార్‌కు ఫొటోతీసి వివరాలు పోస్టు చేయడంతో ట్వి ట్టర్ ద్వారా డ్రైవర్‌కు సజ్జనార్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్ రీజినల్ మేనేజర్ డి.విజయభాను, వరంగల్-2డిపో మేనేజర్ వి.జోత్స్న అధికారులు డ్రైవర్ వెంకన్నకు అభినం దనలు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని మహిళ మృతి

స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు 12: స్టేషన్‌ఘన్‌పూర్‌లోని జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొ ట్టిన సంఘటనలో ఓ గుర్తు తెలియని మహిళ (సుమారు 50-55 ఏళ్లు) మృతి చెందింది. ఈ సంఘ టన సోమవారం ఉదయం చోటుచేసుకుంది. పోలీసు లు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. డివిజన్ కేంద్రంలో ని సబ్‌స్టేషన్ సమీపంలో జాతీయ రహదారి వెంట ఓ గుర్తు తెలియని మహిళ నడుచుకుంటూ వస్తోంది. ఈ క్రమంలో జనగామ నుంచి హనుమకొండ వైపు వెళ్తున్న గుర్తు తెలియని వాహనం ఢీకొట్టి కొంత దూరం మృతదేహాన్ని ఈడ్చుకెళ్లింది. రహదారిపై పడి న మృతదేహంను ఆ సమయంలో ఎవరూ గమనించ కపోవడంతో జనగామ నుంచి హనుమకొండ వైపు అతివేగంగా వెళ్లే వివిధ వాహనాలు మృతదేహం పైనుంచి వెళ్లడంతో పూర్తిగా నుజ్జునుజ్జు కావడంతో పాటు శరీర భాగాలు చెల్లాచెదురుగా పడిపోయాయి. అటుగా వెళ్లిన గ్రామ పంచాయతీ సిబ్బంది రహదారిపై మహిళ మృతదేహాన్ని గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి పోలీసు సిబ్బంది, జీపీ సిబ్బంది చేరుకొని మహిళ మృతదేహం ను, శరీర భాగాలను ప్యాక్ చేసి వరంగల్ ఎంజీఎంకు తరలించారు. ఘన్‌పూర్ జీపీ జూనియర్ అసిస్టెంట్ బుర్ర శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ జి.వేణు తెలిపారు.

వరంగల్ వస్త్రనగరికి కలిసి వచ్చేనా..?!

- దక్షిణ కొరియా పారిశ్రామిక వేత్తలకు సీఎం రేవంత్‌రెడ్డి ఆహ్వానం
- సీఎం పర్యటనతో మరిన్ని కొరియా కంపెనీలు వచ్చే చాన్స్





(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్)

వరంగల్ కాకతీయ టెక్స్‌టైల్ పార్కుపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. భారీగా పెట్టుబడులను ఆహ్వానించి వరంగల్‌ను వస్త్రనగరిగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. జూన్ 29వ తేదీన సీఎం రేవంత్‌రెడ్డి టెక్స్‌టైల్ పార్కులో పర్యటించి పరిశ్రమలు రాకపోవడానికి గల కారణాలు తెలుసుకున్నారు. తన విదేశీ పర్యటనలో వరంగల్ టెక్స్‌టైల్‌పార్కులో పెట్టుబడుల కోసం దక్షిణ కొరియాలోని ప్రముఖ కంపెనీలతో సీఎం రేవంత్‌రెడ్డి రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించారు. ఇప్పటికే గత ఏడాది కొరియాకు చెందిన యంగాన్ కంపెనీ ఎనిమిది ఫ్యాక్టరీలను పెట్టేందుకు ఎంవోయూ కుదుర్చుకోగా, సీఎం పర్యటనతో మరిన్ని కొరియా కంపెనీలు మెగా టెక్స్‌టైల్ పార్కులో పెట్టుబడులకు ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయనే చర్చ జరుగుతోంది.

సీఎం పర్యటనతో కలిసి వచ్చేనా..?

వరంగల్ జిల్లా గీసుకొండ మండలం శాయంపేట హవేలీలో 2017లో అప్పటి ప్రభుత్వం రూ.1,350కోట్ల వ్యయంతో 1,150 ఎకరాల్లో సుమారు 200లకు పైగా వస్త్ర కంపెనీలు, లక్ష మందికి ప్రత్యక్షంగా, మరో నాలుగు లక్షల మందికి పరోక్షంగా కేఎంటీపీ ద్వారా ఉపాధి కల్పించబోతున్నట్లుగా గత ప్రభుత్వం ఆశలు రేపింది. 22 కంపెనీలతో ఎంఓయూ చేసుకున్నప్పటికీ ఏడేళ్లలో కేవలం మూడు కంపెనీలు మాత్రమే అడుగు పెట్టాయి. ఇందులో 2021 జూలై 7వ తేదీన కైటెక్స్ సంస్థ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. కేరళకు చెందిన కైటెక్స్ రూ.1,200కోట్ల వ్యయంతో 187ఎకరాల్లో చిన్నపిల్లల దుస్తుల తయారీ యూనిట్‌ను నెలకొల్పింది. అలాగే గణేషా ఎకోపెట్, ఎకోటెక్ కంపెనీలు రూ.588కోట్ల వ్యయంతో సుమారు 50 ఎకరాల్లో రెండు యూనిట్లను ప్రారంభించింది. వాడి పడేసిన ప్లాస్టిక్ బాటిళ్లను సేకరించి రీసైక్లింగ్ చేస్తున్నారు. వీటితో దారాలను తయారు చేస్తుండగా, మరో యూనిట్ బాటిల్ తయారీకి ముడి సరుకును అందిస్తుంది. ప్రస్తుతం ఈ రెండు కంపెనీలే ఇక్కడ ఉత్పత్తి చేపట్టాయి. గత ఏడాది దక్షిణ కొరియాకు చెందిన యంగాన్ కంపెనీ 8 ఫ్యాక్టరీలను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. 2023లో గత ప్రభుత్వంతో యంగాన్ కంపెనీ ఒప్పందం చేసుకుంది. అయితే ఇప్పటి వరకు ఆశించిన స్థాయిలో పనులు ఇంకా పూర్తి కాలేదు. దీంతో జూన్ 29న వరంగల్ పర్యటనలో సీఎం రేవంత్‌రెడ్డి కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కును సందర్శించారు. పరిశ్రమలు రాకపోవడానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ నేపథ్యంలో టెక్స్‌టైల్ రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చే దక్షిణ కొరియా దేశంపై ఫోకస్ పెట్టిన సీఎం రేవంత్‌రెడ్డి తన విదేశీ పర్యటనలో భాగంగా ఆ దేశాన్ని సందర్శించారు. ఇప్పటికే కాకతీయ టెక్స్‌టైల్ పార్కులో పెట్టుబడులు పెట్టిన యంగాన్ కంపెనీ, కొరియా ఫెడరేషన్ ఆఫ్ టెక్స్‌టైల్ ఇండస్ట్రీతోపాటు మరో 25 అగ్రశ్రేణి కంపెనీలతో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించి పెట్టుబడులకు ఆహ్వానించటంతో వరంగల్‌లో వస్త్రనగరి భవిష్యత్తుపై ఆశలు చిగురిస్తున్నాయి. ఆశించిన స్థాయిలో కంపెనీలు మెగా టెక్స్‌టైల్ పార్కులో పెట్టుబడులు పెడితే వరంగల్ వస్త్రనగరిగా అభివృద్ధి చెందనుంది. అంతేకాకుండా సుమారు 2లక్షల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి, ఉద్యోగ అవకాశాలు రానున్నాయి. దీంతో సీఎం రేంవత్‌రెడ్డి కొరియా పర్యటనలో కంపెనీలకు ఆహ్వానంపై ఉమ్మడి వరంగల్ జిల్లా వాసుల ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

కొరియా కంపెనీలతో సీఎం చర్చలు

వరంగల్‌లోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో పెట్టుబడులు పెట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆహ్వానికి దక్షిణ కొరియా టెక్స్‌టైల్ ఫెడరేషన్ సానుకూలంగా స్పందించింది. విదేశీ పర్యటనలో భాగంగా సోమవారం దక్షిణ కొరియా దేశంలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా జరిగిన బిజినెస్ రౌండ్‌టేబుల్ సమావేశంలో పలు గ్లోబల్ కంపెనీల అధినేతలు, బిజినెస్ గ్రూపులతో సమావేశాలు, చర్చలు జరిపారు. ఈ సందర్భంగా కొరియా ఫెడరేషన్ ఆఫ్ టెక్స్‌టైల్ ఇండస్ట్రీ (కేఓఎఫ్ఓటీఐ) ఆధ్వర్యంలో జరిగిన బిజినెస్ రౌండ్‌టేబుల్ సమావేశంలో వరంగల్ కాకతీయ టెక్స్‌టైల్ పార్కులో సౌకర్యాలు, ప్రభుత్వం అందించే సహకారంపై సీఎం వివరించారు. టెక్స్‌టైల్ రంగం అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న కార్యాచరణపై స్థానిక కంపెనీలతో పాటు ప్రపంచస్థాయి కంపెనీలకు కూడా అనుకూలంగా ఉందని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. వరంగల్ కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో పెట్టుబడులకు సంబంధించిన అవకాశాలపై సీఎం వివరించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో యంగాన్ కార్పొరేషన్ చైర్మన్ కియాంగ్ సంగ్, కొరియా ఫెడరేషన్ ఆఫ్ టెక్స్‌టైల్ ఇండస్ట్రీ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ సొయంగ్ జూ సహా 25 అగ్రశ్రేణి టెక్స్‌టైల్ కంపెనీల అధినేతలు పాల్గొన్నారు. కాగా, సీఎంతో పరిశ్రమలు, ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

కాళోజీ కళాక్షేత్రానికి రూ.45 కోట్ల నిధులు

వరంగల్ కార్పొరేషన్, ఆగస్టు 12: గ్రేటర్ వరంగల్ పరిధిలోని హనుమకొండ బాలసముద్రంలో నిర్మిస్తున్న కాళోజీ కళాక్షేత్రం నిర్మాణం చేసేందుకు రూ.45 కోట్ల నిధులను విడుదల చేస్తూ మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేసింది. 2015లో రాష్ట్ర ప్రభుత్వం రూ.85.10కోట్లతో వరంగల్ నగరంలో కాళోజీ కళాక్షేత్రం నిర్మాణాలు చేపట్టాలని ప్రత్యేక జీవోను జారీ చేస్తూ ముందుగా రూ.40.10కోట్ల నిధులను మంజూరు చేస్తూ నిర్మాణ పనులను తెలంగాణ టూరిజం శాఖకు పనులను అప్పగించింది. కానీ సదరు శాఖ అధికారులు పనుల్లో జాప్యం చేయడంతో అప్పటి ప్రభుత్వం కాళోజీ కళాక్షేత్రం నిర్మాణ పనులను వరంగల్ కుడాకు అప్పగించింది. అప్పటి నుంచి కుడా అధికారులు పనులు చేస్తున్నారు. కాగా పనులు అంతిమదశకు చేరడంతో మిగతా పెండింగ్ నిధులు మంజూరు చేయాలని కుడా వైస్ చైర్మన్ అశ్విని తానాజీ వాకడే రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు సంబంధిత అధికారులను కోరారు. వారు వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న రూ.45కోట్ల నిధులను విడుదల చేస్తూ జిల్లా అధికారులకు సమాచారం ఇవ్వడంతో పాటు ప్రత్యేక జీవోను విడుదల చేశారు. అంతేకాకుండా సెప్టెంబరు 9లోగా కళాక్షేత్రం పనులు పూర్తి చేయాలని ఆదేశించినట్టు కుడా అధికారులు తెలిపారు.

55 క్వింటాళ్ల పీడీఎస్ రైస్ పట్టివేత

వరంగల్ క్రైం, ఆగస్టు 12: కమలాపూర్ మండలం అంబాల గ్రామంలో రూ.1లక్ష 37వేల విలువ కలిగిన 50 క్వింటాళ్ల పీడీఎస్ రైస్‌ను సోమవారం టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. టి.రాజు అనే వ్యక్తి అంబాల పరిసర ప్రాంతాల్లో పీడీఎస్ రైస్‌ను కొనుగోలు చేసి తరలిస్తున్నట్లు సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడిచేసి పట్టుకున్నారు. విచారణ నిమిత్తం రాజును కమలాపూర్ పోలీసులకు అప్పగించారు. ఈ విషయాన్ని టాస్క్‌ఫోర్స్ సీఐ రంజిత్‌కుమార్ ధృవీకరించారు.

అస్తవ్యస్త గురుకులాలు

5వ పేజీ తరువాయి

పడుతున్నారు. హాస్టళ్లలోని విద్యార్థులకు నేటి వరకు యూనిఫామ్ అందించలేదు.

ములుగు జిల్లా

ములుగు జిల్లాలోని ములుగు మండలం బండారుపల్లిలోగల తెలంగాణ బాలుర గురుకులంలో ఈనెల 1వ తేదీ రాత్రి 8వ తరగతి విద్యార్థి శ్రీకర్ విషపురుగు కుట్టడంతో ఆస్పత్రికి తీసుకువెళ్లి చికిత్స చేయించారు. 2వ తేదీన తెల్లవారుజామున 5గంటలకు 10వ తరగతి విద్యార్థి ప్రణయ్ కడుపునొప్పితో బాధపడుతుండగా ములుగు ఆస్పత్రిలో ప్రథమ చికిత్స తర్వాత ఉపాధ్యాయులు హనుమకొండలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అదేరోజు ఉదయం 8గంటల సమయంలో పాఠశాల మైదానంలో ప్రార్థన జరుగుతుండగా, పదో తరగతి విద్యార్థి కార్తీక్ స్పృహతప్పి పడిపోయాడు. హుటాహుటిన ఏరియా వైద్యశాలకు తరలించగా పరిస్థితి విషమించడంతో వెంటనే హనుమకొండకు ఉపాధ్యాయులు తరలించారు. ప్రస్తుతం కార్తీక్ ఆరోగ్యం ఆందోళనకరంగా ఉన్నట్లు తెలిసింది. వారంరోజులుగా సదరు విద్యార్థి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ గురుకులం చుట్టూ ప్రహరీ సరిగ్గా లేకపోగా పిచ్చి మొక్కలు దట్టంగా మొలవడంతో విషపురుగుల సంచారం ఉంది. తరుచూ విద్యార్థులు పాములు, తేళ్లను చూస్తున్నట్లు చెప్పారు. ఒకేరోజు ముగ్గురు విద్యార్థులు అస్వస్థతకు గురికావడంతో స్పందించిన రాష్ట్ర మంత్రి సీతక్క గురుకులాన్ని సందర్శించారు. విద్యార్థులకు ధైర్యం చెప్పి ప్రహరీ నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులకు సూచించారు. ప్రస్తుతం ములుగు మండలం మల్లంపల్లి వద్ద ఓ ప్రైవేటు భవనంలో మంగపేట సాంఘిక సంక్షేమ బాలుర గురుకులం కొనసాగుతోంది. భవనం సమీపంలోనే అటవీ ప్రాంతం ఉండటం, చుట్టూ పరిసరాలు చిత్తడిగా ఉండటంతో విద్యార్థులకు రక్షణ కరువైంది. జాకారం సాంఘిక సంక్షేమ బాలుర పాఠశాల/కళాశాల గురుకులం పరిస్థితి కూడా దాదాపు ఇదే విధంగా ఉంది. చుట్టూ ప్రహరీ ఉన్నప్పటికీ సమీపంలో అటవీ ప్రాంతం, చిత్తడి ప్రదేశాలుండటంతో ప్రమాదం పొంచి ఉంది. కాగా, ములుగులోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకులం మూడంతస్థుల ప్రైవేటు భవనంలో కొనసాగుతోంది. ఆటస్థలం లేకపోవడంతో బాలికలు పక్కనే ఉన్న ప్రైవేటు ఖాళీ స్థలాన్ని ఉపయోగించుకుంటున్నారు. చుట్టుపక్కల పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయి. తీవ్ర మానసిక ఒత్తిడికి గురైన ఈ గురుకులానికి చెందిన 9వ తరగతి విద్యార్థిని కార్తీకశ్రీ ఈనెల 9న పాఠశాల భవనం మూడో అంతస్థు నుంచి దూకింది. తీవ్ర గాయాలతో బాలిక ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది.

మహబూబాబాద్ జిల్లా

మహబూబాబాద్ జిల్లా పరిధిలోని 18 మండలాల్లో సాంఘిక, గిరిజన సంక్షేమ గురుకుల, ఆశ్రమ పాఠశాలలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాలు, మోడల్ స్కూల్, ఏకలవ్య గురుకుల పాఠశాల, కళాశాలల బాల, బాలికల వసతిగృహాలు 21 ఉన్నాయి. వీటిల్లో కొన్ని మహాత్మాజ్యోతిబా పూలే, మైనారిటీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ హాస్టళ్ల అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి, జిల్లా కేంద్రంలోని ఎస్సీ, ఎస్టీ బాలుర కళాశాల హాస్టల్‌లో నీటి సమస్య తలెత్తితే పక్కనే ఉన్న ఎస్సీ (సి,ఈ) బాలుర పాఠశాల హాస్టల్‌లో స్నానాలు చేయాల్సిన దుస్థితి నెలకొంది.

జనగామ జిల్లా

జనగామ జిల్లాలో 5 సాంఘిక సంక్షేమ గురుకులాలు, 8 బీసీ గురుకులాలు, 2 మైనారిటీ గురుకులాలు, ఒక రెసిడెన్షియల్ పాఠశాల ఉన్నాయి. గతంలో ఏర్పాటైన గురుకులాల భవనాలు పాతబడి శిధిలావస్థకు చేరుకున్నాయి. స్టేషన్‌ఘన్‌పూర్‌లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో మరుగుదొడ్ల తలుపుల రేకులు విరిగిపోయాయి. జనగామ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లోని మరుగుదొడ్లకు అసలు తలుపులే లేవు. పాలకుర్తిలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ఆవరణలో పిచ్చిమొక్కలు దట్టంగా పెరిగి అడవిని తలపిస్తోంది. ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులు లీకేజీ అవుతున్నాయి. పాలకుర్తి మండలంలోని గిరిజన బాలికల గురుకుల పాఠశాల, తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు సరిపడా గదులు, మంచాలు లేవు. పాలకుర్తిలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ప్రహరీ వర్షానికి కూలిపోయి మూడేళ్లవుతోంది. విద్యార్థులకు రక్షణ లేకుండా పోయింది. విద్యార్థులకు ఇప్పటివరకు చెద్దర్లు, దుప్పట్లు ఇవ్వలేదు. స్టేషన్‌ఘన్‌పూర్ మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో మరుగుదొడ్లు అధ్వాన్నంగా ఉన్నాయి.

జయశంకర్ భూపాలపల్లి జిల్లా

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 6 గురుకులాలు ఉన్నాయి. వీటిల్లో ఈ యేడాది విద్యాసంవత్సరానికి గాను 2,460 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. భూపాలపల్లి పట్టణంలోని గాంధీనగర్‌లో గల మైనారిటీ గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలలో సరిపడా గదులు లేవు. 380 మంది విద్యార్థులకు గాను 9 గదులు నిద్రించడానికి, 6 గదులు క్లాస్ రూమ్‌లకు వినియోగిస్తున్నారు. రాత్రుల్లో వరాండాల్లోనే నిద్రిస్తున్నారు. పడుకునే బెడ్ల పక్కనే ర్యాక్‌లపై వారి దుస్తులు ఆరబెట్టుకొంటున్నారు. ఫ్యాన్‌లు సరిపడా లేవు. ఇప్పటివరకు విద్యార్థులకు నోట్ పుస్తకాలు మంజూరు కాలేదు. యూనిఫామ్ కూడా రాలేదు. సౌకర్యాలపై ఒకరిద్దరు విద్యార్థులను పలకరించగా భోజనం సరిగ్గా ఉండటం లేదని చెప్పుకొచ్చారు. రాత్రి వేళల్లో దోమలతో సావాసం చేయాల్సి వస్తోందని వాపోయారు.

చికిత్స పొందుతూ వివాహిత మృతి

మడికొండ, ఆగస్టు 12: యువకుడి వేధింపులు భరించలేక గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన వివాహిత(అంగన్‌వాడీ టీచర్) చికిత్స పొందుతూ మృతి చెందింది. మడికొండ ఏఎస్సై చంద్రమౌళి తెలిపిన వివరాల ప్రకారం.. గ్రేటర్ వరంగల్ 64వ డివిజన్ టేకులగూడెం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ ఆరుముల్ల రమేష్‌కు అదే గ్రామానికి చెందిన అనితకు 14 యేళ్ల కిందట వివాహం జరుగగా వారికి ఇద్దరు కుమారులు ఉన్నారు. కాగా, కొన్ని నెలలుగా అదే గ్రామానికి చెందిన మాతంగి రాజుతో ఏర్పడిన పరిచయాన్ని ఆసరాగా తీసుకొని అతడు అనితను లైంగిక వేధింపులకు గురి చేస్తున్నాడు. ఈ విషయమై పెద్దమనుషుల సమక్షంలో పంచాయితీ జరిగింది. కొన్ని రోజులు అనిత తన తల్లిగారింటికి వెళ్లి వచ్చింది. రాజు తిరిగి ఫోన్ చేస్తూ, మెసేజ్‌లు చేస్తూ వేధిస్తూ బ్లాక్ మెయిల్ చేస్తుండడంతో అప్పటికే తన పరువుపోయిందని భావించిన అనిత.. ఈనెల 10న గడ్డి మందు తాగింది. తన కుమారుడి ద్వారా విషయం తెలుసుకున్న ఆమె భర్త ఆమెను ఎంజీఎం ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందింది. మృతురాలి భర్త రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపారు.

విషజ్వరంతో బాలుడి మృతి



లకావత్ రాజశేఖర్ (ఫైల్)

కొత్తగూడ, ఆగస్టు 12: విషజ్వరంతో బాలుడు మృతి చెందిన ఘటన మహబూబాబాద్ జిల్ల కొత్తగూడ మండలంలోని చిన్నతండాలో సోమవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని రేణ్యాతండా గ్రామపంచాయతీ పరిధిలోని చిన్నతండాకు చెందిన లకావత్ లక్ష్మీ, రామచంద్రుల కుమారుడు రాజశేఖర్‌కు(17) రెండు రోజుల క్రితం తీవ్రజ్వరం వచ్చింది. దీంతో కుటుంబ సభ్యులు హనుమకొండలోని ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో చేర్పించగా, చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతిచెందాడు.

వరంగల్ జిల్లా లీగల్ సెల్ చైర్మన్‌గా శ్రీనివాస్

కన్వీనర్‌గా కొక్కొండ రమేష్ నియామకం



శామంతుల శ్రీనివాస్



కొక్కొండ రమేష్


వరంగల్ లీగల్, ఆగస్టు 12: వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ చైర్మన్‌గా, న్యాయవాది శామంతుల శ్రీనివాస్‌ను, కన్వీనర్‌గా న్యాయవాది కొక్కొండ రమేష్‌ను నియమిస్తూ రాష్ట్ర లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. సోమవారం ఈ మేరకు రాష్ట్ర లీగల్‌సెల్ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్‌రావు చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. అదే విధంగా వైస్‌చైర్మన్లుగా న్యాయవాదులు ఇ.ఆనంద్‌మోహన్, మహ్మద్ అజామ్, గునిగంటి శ్రీనివాస్, ఇజ్జగిరి సురేష్, కొడిదల సంజయ్‌కుమార్, గంపా వెంకట రమణను నియమించారు. జాయింట్ కన్వీనర్లుగా న్యాయవాదులు జీవీ రమణమూర్తి, గన్ను హరిహర కుమార్, ఎం. శ్రీనాథ్‌బాబు, రొడ్డ అమృతరావు, రాచర్ల సురేశ్, మహ్మద్ జానికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు అభినందనలు తెలిపారు.

భూ వివాదంలో హెడ్‌కానిస్టేబుల్ సస్పెన్షన్


వరంగల్ క్రైం, ఆగష్టు 12: భూ వివాదంలో జోక్యం చేసుకున్న ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ తోట బాబు అలియాస్ పోలీస్ బాబుపై సస్పెన్షన్ వేటు పడింది. సోమవారం ఈ మేరకు సీపీ ఉత్తర్వులు జారీ చేశారు. 2019లో వరంగల్ ప్రాంతలో స్థలం కొనుగోలు చేసేందుకు ఒక వ్యక్తి కొంత మొత్తాన్ని చెల్లించి అగ్రిమెంట్ చేసుకుంన్నాడు. ఆ సమయంలో కరోనా రావడంతో సదరు వ్యక్తి స్థల యజమానికి పూర్తిగా డబ్బులు చెల్లించలేదు. దీంతో యజమాని ఇటీవల వేరే వ్యక్తికి విక్రయించాడు. ఇది తెలిసి మొదట అగ్రిమెంట్ చేసుకున్న వ్యక్తి వచ్చి స్థల యజమానితో గొడవకు దిగాడు. ఈ తంతు మొత్తం ఇంతేజార్‌గంజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఆ సమయంలో హెడ్‌కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న బాబు భూ వివాదం విషయం తలదూర్చి సీఐ పేరు చెప్పి డబ్బులు తీసుకున్నట్లు తెలిసింది. రెండు రోజుల కిందట ఇరువర్గాల మధ్య శివనగర్‌లో జరిగిన పంచాయితీకి హాజరైన బాబు.. అగ్రిమెంట్ చేసుకున్న వ్యక్తిని బెదిరించినట్లు తెలిసింది. సదరు బాధితుడు మిల్స్‌కాలనీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, తోట బాబుతో పాటు మరో వ్యక్తిపై కేసు నమోదు చేశారు. సీపీకి నివేదిక ఇవ్వడంతో, బాబుపై సస్పెన్షన్ వేటు పడింది. ఈ విషయమై మిల్స్‌కాలని పోలీస్ స్టేషన్ సీఐ మల్లయ్యను వివరణ కోరగా కానిస్టేబుల్‌పై తమ స్టేషన్‌లో ఎలాంటి కేసు నమోదు కాలేదని తెలపడం గమనార్హం.

తండ్రి మృతితో ఆగిన గుండె

పెద్దంపేటలో తనయుడి హఠాన్మరణం ● తండ్రికొడుకుల మృతితో విషాదఛాయలు



బీసుల పెద్ద లస్మయ్య(ఫైల్)




బీసుల కృష్ణరాజు(ఫైల్)

మహదేవపూర్ రూరల్, ఆగస్టు 12: కనిపెంచిన తండ్రి హఠాన్మరణంతో తనయుడి గుండె తట్టుకోలేకపోయింది. తండ్రి మృతితో తల్లడిల్లుతూ రోదించిన కొడుకు సైతం గుండెపోటుతో మృత్యువాత పడడంతో ఆ కుటుంబంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న తండ్రి, కొడుకుల మృతితో గ్రామంలో రోదనలు మిన్నంటాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం పెద్దంపేట గ్రామానికి చెందిన బీసుల పెద్ద లస్మయ్య(62) సోమవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందాడు. తండ్రి మృతిని తట్టుకోలేని ఆయన పెద్ద కొడుకు బీసుల కృష్ణరాజు(30) రోదిస్తూనే తండ్రి అంత్యక్రియలు నిర్వహించారు. మధ్యాహ్నం తండ్రి అంత్యక్రియలు నిర్వహించిన అనంతరం ఇంటికి వచ్చిన కొడుకు.. అస్వస్థతకు గురికావడంతో కుటుంబసభ్యులు జిల్లా కేంద్రంలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అప్పటికే కృష్ణరాజు మృతిచెందినట్లు వైద్యులు చెప్పడంతో ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. గంటల వ్యవధిలోనే ఒకే కుటుంబానికి చెందిన తండ్రీకొడుకులు మృతిచెందడంతో ఆ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. తండ్రి లస్మయ్యకు భార్యతో పాటు ఇద్దరు కుమారులు కాగా, కృష్ణరాజు మొదటి సంతానం. కృష్ణరాజుకు భార్య రాణితో పాటు ఎనిమిది నెలల కుమారుడు ఉన్నాడు.

డీఎస్ఆర్ కోళ్ల ఫామ్‌ను వెంటనే మూసివేయాలి

హనుమకొండ కలెక్టరేట్ ఎదుట గ్రామస్తుల ధర్నా



హనుమకొండ కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న గ్రామస్తులు, సీపీఐ(ఎంఎల్)నాయకులు

హనుమకొండ కలెక్టరేట్, ఆగస్టు12: హనుమకొండ జిల్లాలోని ఆత్మకూరు మండలం నీరుకుళ్ల గ్రామంలో ఉన్న డీఎస్ఆర్ కోళ్ల ఫామ్‌ను వెంటనే మూసి వేయాలని నీరుకుళ్ల (కందిబండ), పెంచికలపేట, కేవశాపురం గ్రామాలకు చెందిన ప్రజలు.. సీపీఐ (ఎంఎల్)నాయకులతో కలిసి సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు గడ్డం సదానందం గ్రామస్తులతో కలిసి మాట్లాడారు. నీరుకుళ్ల గ్రామ శివారులోని చెన్నకేశవ స్వామి ఆలయం పక్కనే వేరు గ్రామాలకు చెందిన వ్యక్తులు లాభార్జనే ధ్యేయంగా ఫౌల్ట్రీఫామ్‌లు ఏర్పాటుచేసి గ్రామ ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలిగిస్తున్నారన్నారు. కోళ్లఫామ్ నుంచి దుర్వాసన వస్తోందని, దీంతో గ్రామ ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారన్నారు. పారిశుధ్యంపై కోళ్లఫామ్ యజమానిని గ్రామస్తులు అడగగా గ్రామస్తులపై యజమాని దుర్భాషలాడుతూ కేసులు పెట్టించాడని ఆరోపించారు. వెంటనే కలెక్టర్ స్పందించి కోళ్లఫామ్ యజమానిపై చర్యలు తీసుకుని ఈగలు దోమల వ్యాప్తి చెంది ప్రజలను అనారోగ్యం పాలు చేస్తున్న కోళ్లఫామ్‌ను మూసివేయించాలన్నారు. ధర్నా అనంతరం కలెక్టర్ ప్రావీణ్యకు వినతిపత్రం అందజేశారు. ధర్నాలో నీరుకుళ్ల(కందిబండ), పెంచికలపేట, కేశవాపూర్ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

ములుగు కలెక్టరేట్, ఆగస్టు 12: ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ టీఎస్.దివాకర అన్నారు. సోమవారం ములుగు కలెక్టరేట్ సమావేశపు మందిరంలో ప్రజావాణి కార్యక్రమం జరగగా ఆయన పాల్గొని ప్రజల నుంచి 82 దరఖాస్తులను స్వీకరించడంతోపాటు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన ప్రతీ దరఖాస్తును అధికారులు పరిష్కరించాలని, ఎట్టి పరిస్థితుల్లో వాటిని పెండింగ్‌లో పెట్టవద్దని అన్నారు. వారం వారం ఫిర్యాదులను పరిష్కరించుకుంటూ ముందుకు సాగాలని అధికారులకు సూచించారు. అధికారులు ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అదనపు కలెక్టర్‌లు పి.శ్రీజ, సీహెచ్.మహేందర్‌జీ, ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, డీఆర్‌డీవో సంపత్‌రావు, డీఎంహెచ్‌వో అల్లెం అప్పయ్య, డీసీఎస్‌వో రాంపతి, డీసీవో సర్ధార్‌సింగ్, సీపీవో ప్రకాష్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తుల రవి పాల్గొన్నారు.

దళితబంధు నిధులను విడుదల చేయాలి

ములుగు కలెక్టరేట్, ఆగస్టు 12: రెండో విడత దళితబంధు నిధులను విడుదల చేయాలని రాష్ట్ర దళితబంధు సాధన సమితి అధ్యక్షుడు కోగిల మహేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఆధ్వర్యంలో లబ్ధిదారులు జాతీయ రహదారి మీదుగా అంబేద్కర్ సెంటర్ వరకు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ దివాకరకు అందజేశారు. రాష్ట్ర దళితబంధు కోఆర్డినేటర్ మడికొండ రమేష్, రాష్ట్ర సలహాదారు దర్శనాల సంజీవ, నాయకులు రాజేష్, శ్యాంబాబు, జనగాం రవి, కవ్వంపల్లి బాబు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

మహాముత్తారం, ఆగస్టు12: మండలంలోని కొర్లకుంట, మాదారం, యామన్‌పల్లి గ్రామాలలో పోలీసులు సైబర్ నేరాలపై అవగహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామ ప్రధాన కుడలిలలో గ్రామస్తులతో సమావేశమై సైబర్ నేరాల బారిన రైతులు, విద్యావంతులు కూడ పడుతున్నారని, అపరిత ఫోన్ కాల్ వచ్చినపుడు వ్యక్తిగత వివరాలు, బ్యాంకు, ఎటీఎం వివరాలు చెప్పవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మోహన్‌రెడ్డి, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇబ్బందులు కలిగించొద్దు

భూపాలపల్లిటౌన్, ఆగస్టు 12: ప్రజలకు సేవ చేసే భాగ్యం కలగడం అదృష్టమని, అలాంటి అవకాశం వస్తే వదులుకోవద్దని, వారికి ఇబ్బందులు కలగకుండా సేవలందించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. నూతనంగా నియామకమైన ఏఈఈలను సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధికి సహాయ సహకారాలని అందించాలని కోరారు.

ఆంధ్రజ్యోతి కథనంపై కార్మికుల్లో చర్చ

- విజిలెన్స్ విచారణకు రంగం సిద్ధం...?

కాకతీయఖని, ఆగస్టు 12: సింగరేణి భూపాలపల్లి ఏరియాలో పనిచేస్తున్న అర్హులైన కార్మికులకు అన్యాయం జరుగుతుందని ఆదివారం ఆంధ్రజ్యోతి దినపత్రికలో 'అర్హులకు అన్యాయం' అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. అయితే సోమవారం గనులు, డిపార్టుమెంటుల్లో ఈ కథనంపై కార్మికుల్లో చర్చ కొనసాగింది. ఏరియాలో అవినీతి పెరిగిపోతోందని, పైసా, పలుకు బడి ఉన్నోళ్లకే పనులు అవుతున్నాయని ఇలాంటి చర్యలను కట్టడి చేయాల్సిన అవసరముందని కార్మికులు చర్చించుకుంటున్నట్లు సమాచారం. అయితే జరిగిన పొరపాట్లను సరిదిద్దుకునేందుకు అధికారులు ప్రయాత్నాలు ముమ్మరం చేసినట్లు తెలుస్తోంది. బాధితులను పిలిపించుకుని గనిస్థాయి అధికారులు చర్చలు జరిపినట్లు సమాచా రం. క్వార్టర్ల అంశంలోనూ అధికారులు చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. అయితే సింగరేణి వ్యాప్తంగా భూపాలపల్లి ఏరియా హాట్ టాపిక్‌గా మారిందని పలువురు నాయకులు చెబు తున్నారు. గతంలో ఓ కార్మికుడు తన పని చేసేందుకు ఓ అధికారి డబ్బులు డిమాండ్ చేశాడని కార్మిక సంఘం నాయకునితో కార్మికుడి వారసుడు మొరపెట్టుకున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో పలు వార్త పత్రికల్లో కథనాలు ప్రచురితమయ్యాయి. ఈ క్రమంలో డిప్యుటేషన్‌ల అంశంలో సీనియర్ కార్మికులకు అన్యాయం జరుగుతోందని కార్మికులు ఆవేదన చెందడంతో ఏరియా కాంట్రవర్సీలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిందని పలువురు చర్చించుకు ంటున్నారు.

- విజిలెన్స్ విచారణకు రంగం సిద్ధం...?

సింగరేణి భూపాలపల్లి ఏరియాలో జరుగుతున్న డిప్యూటేషన్, క్వార్టర్ కేటాయింపులపై సింగరేణి కార్పోరేట్ అధికారులు విజిలెన్స్ విచారణకు ఆదేశించినట్లు విశ్వసనీయ సమాచారం. డిప్యూటేషన్, సర్వేజ్ పనులు రూల్స్ ప్రకారం జరుగుతున్నాయా...? లేక ఎవరి సొంత ప్రయోజనాలకోసం జరుగుతున్నాయో అనే కోనంలో విచారణ చేపట్టనున్నట్లు సమాచారం. గనులు, డిపార్టుమెంటులలో బినామీలగా ఎవరు పనిచేస్తున్నారు, అధికారాలను దుర్వినియోగం చేస్తున్న పలువురు ఉన్నతాధికారులు ఎవరూ అనే అంశాలపై విచారణ చేపట్టేందుకు పావులు కదుపుతున్నట్లు సమాచారం.

పార్టీ బలోపేతానికి కౌన్సిల్ సమావేశాలు

- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి



కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న చాడ వెంకట్‌రెడ్డి

కాకతీయఖని, ఆగస్టు 12: దేశంలో, రాష్ట్రంలో సీపీఐ పార్టీ బలోపేతానికి రాష్ట్ర నిర్మాణ కౌన్సిల్ సమావేశాలను నిర్వహిస్తున్నామని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి అన్నారు. భూపాలపల్లి పట్టణంలోని కొమురయ్య భవన్‌లో సోమవారం జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశానికి ముఖ్య అతిథిగా వెంకట్‌రెడ్డి హాజరై మాట్లాడారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి రాగానే నీట్ పేపర్ లీకేజీ వంటి అనేక సమస్యలతో నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. కేంద్ర బడ్జెట్‌లో వారికి సహకరించిన మిత్ర పక్షాలకు అధిక నిధులు కేటాయించి తెలంగాణకు అన్యాయం చేశారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో పొందుపరిచిన అంశాలను కేంద్రం విస్మరించిందన్నారు. గత పది సంవత్సరాలు కేసీఆర్ ప్రభుత్వం ఒట్టెద్దు పోకడలకు పోయారని తెలిపారు. దీంతో విసుగు చెందిన రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని తెలిపారు. ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకున్న వారి అంశాన్ని మరోసారి ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తామన్నారు. ప్రజాసమస్యలపై నిరంతరం పోరాడేలా తమ కార్యచరణ ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, కౌన్సిల్ సభ్యులు మోటపలుకల రమేష్, శాంతికుమార్, సమిరెడ్డి, ప్రవీణ్, రామ్‌చందర్, విజేందర్, పోశం, శ్రీకాంత్, జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

సంపూర్ణతా అభియాన్ లక్ష్యాలను సాధించాలి

భూపాలపల్లి కలెక్టరేట్, ఆగస్టు 12: సంపూర్ణతా అభియాన్ కార్యక్రమ లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ రాహుల్‌శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నీతి ఆయోగ్ వెనుకబడిన బ్లాక్‌గా గుర్తించిన పలిమెల, మహాముత్తారం మండలాల్లో సంపూర్ణతా అభియాన్ కార్యక్రమం నిర్వహణపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పలిమెల, మహాముత్తారం మండలాల్లో సంపూర్ణతా అభియాన్ కార్యక్రమంను విజయవంతం చేయాలన్నారు. వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో 35 సంవత్సరాలుపైబడిన వారందరికి రక్త నమూనాలు సేకరించి పరీక్షలు నిర్వహించాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లలకు మెనూ ప్రకారం నాణ్యమైన పోషకాహారం అందించాలన్నారు. వ్యవసాయశాఖ అధికారులు మట్టి నమూనాలు సేకరించి డిమాండ్ ఉన్న పంటలను సాగుచేసే విధంగా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్‌మ వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈఓ విజయలక్ష్మీ,సీపీఓ శామ్యూల్ పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేయాలి

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ రాహుల్‌శర్మ అధికారులను ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలపై కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో వివిధ శాఖల నుంచి స్టాల్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు, అధికారులకు ప్రశంస పత్రాలను అందించేందుకు జాబితా సిద్దం చేయాలన్నారు. ప్రధాన వేడుకలు జరిగే అంబేద్కర్ స్టేడియంలో వసతులు కల్పించాలన్నారు. వేడుకల్లోసాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

అధికారుల అండదండలతోనే ఇసుక దందా

మంగపేట. ఆగస్టు 12: మండలంలోని చుంచుపల్లి గోదావరి పరివాహక ప్రాంతంలో ప్రభుత్వ అనుమతితోనే ఇసుక క్వారీలను ఏర్పాటు చేశారని, ఇసుక ఆన్‌లైన్ గడువు ముగిసినా, ఇసుక రెజ్లింగ్ కాంట్రాక్టర్లు పోటీపడి దర్జాగా ఇసుక దందాను అధికారుల అండదండతోనే నిర్వహిస్తున్నారని సీపీఎం ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం మంగపేటలో సీపీఎం ముఖ్య నాయకుల సమావేశం చిరంజీవి అధ్యక్షతన జరుగగా, వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ తమ పార్టీ మండల కమిటి నాయకులతో ఆదివారం ఇసుక డంపు కుప్పల వద్దకు వెళ్లి పరిశీలించామని, ఆంధ్రజ్యోతిలో ఆదివారం ప్రచురితమైన కథనం నిజమని వెల్లడించా రు. కొందరు ఇసుక మాఫీయా వ్యాపారులు తామే డంపు చేశామనే ధీమాతో రాత్రి వెళాల్లో యదేచ్ఛగా యంత్రాలతో లారీలల్లో లోడింగ్ చేయించి పట్టణ ప్రాంతాలకు తరలిస్తున్నారని తమ పరిశీలనలో తేలిందన్నారు. అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఇసుక వ్యాపారులతో చట్టపరమైన చర్యలు తీసుకొని, ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని ఉన్నతాధికారులను వెంకట్‌రెడ్డి కోరారు. సీపీఎం ములుగు డివిజన్ కమిటీ సభ్యులు ఎల్పీ. ముత్యాలు, నర్ర శివప్రసాద్, వేంగేటి వెంకట్ రెడ్డి, మండల కార్యదర్శి జె. చిన్న తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య సమస్యలు పరిష్కరించాలని గ్రామస్థుల ఆందోళన

కాటారం, ఆగస్టు 12:నిత్యం రోడ్లపై మురికినీటి ప్రవాహం, పేరుకుపోయిన చెత్తాచెదారం, నల్లాల లీకేజీలు, పాకురు పట్టిన సీసీ రోడ్డుతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పలువురు రేగులగూడెం గ్రామస్తులు సోమవారం ధర్నాకు దిగారు. గ్రామంలో బురదనీరు పారుతున్న రోడ్డుపై నిల్చొని ఆందోళన బాటపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో కంపు కొడుతున్నా పట్టించుకోవడం లేదని, ఎన్నిమార్లు పంచాయతీ అధికారులకు చెప్పినా చర్యలు చేపట్టలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలోనూ పనులు చేయక గ్రామమంతా దుర్గంధం వెదజల్లుతున్నదని మహిళలు ఆక్రోశించారు. గ్రామస్థుల ఆందోళన విషయం తెలిసి ఎంపీవో వీరస్వామి, జీపీ ప్రత్యేకాధికారి, తహసీల్దార్ నాగరాజు గ్రామానికి వచ్చి ప్రజలతో మాట్లాడారు. రోడ్లపై నీరు ప్రవహించకుండా చర్యలు చేపడతామని, గ్రామస్తులు కూడా సహకరించాలన్నారు. త్వరలోనే పూర్తి స్థాయిలో శాశ్వత చర్యలు తీసుకుం టామన్నారు. ఆందోళన కార్యక్రమంలో నర్సిం హరెడ్డి, రాజేందర్, రాంమూర్తి, రమాకాంత్, బాపు, సమ్మయ్య, వెంకటి, సమ్మక్క, రాధామణి, లక్ష్మీ, నీరజ, మల్లక్క, రజిత, విమల, సత్యమ్మఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

ఏటూరునాగారం రూరల్, ఆగస్టు 12: 163వ జాతీయ రహదారిపై సోమవారం రాత్రి రోడ్డు ప్రమాదం జరగగా ఒకరు మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండలంలోని రొయ్యూర్ గ్రామ సమీపంలోని 163వ జాతీయ రహదారిపై పెట్రోల్ బంక్ వద్ద ద్విచక్ర వాహనాన్ని గుర్తు తెలియని మరొక వాహనం ఢీకొట్టింది. ఈ ఘటనలో ద్విచక్రవాహనంపై వెళుతున్న వ్యక్తి కిందపడగా తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై తాజుద్దీన్ సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి కారణాలపై విచారణ చేపట్టారు. మృతుడి మొబైల్ పూర్తిగా ధ్వంసం కాగా అతడి వద్ద ధృవీకరణకు సంబంధించిన వివరాలు ఏమీ లేకపోవడంతో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కాగా మృతుడి పోస్టుమార్టం నిమిత్తం మండలకేంద్రంలోని సామాజిక ఆసుపత్రికి తరలించారు. మృతుడికి సంబంధించిన వివరాలు తెలియాల్సి ఉంది. దీనిపై పోలీసుల విచారణ కొనసాగిస్తున్నారు.

లైబ్రేరియన్‌కు అవార్డు ప్రదానం

భూపాలపల్లిటౌన్, ఆగస్టు 12: జాతీయ గంధ్రాలయ దినోత్సవాన్ని పురస్కరించుకుని బెస్ట్ లైబ్రేరియన్ అవార్డులను ప్రదానం చేశారు. భూపాలపల్లి జిల్లా నుంచి బెస్ట్ లైబ్రేరియన్‌గా తుడుం చంద్రమౌళిని ఎంపిక చేసి బహుమతిని ప్రధానం చేశారు. తెలంగాణ స్టేట్ సెంట్రల్ లైబ్రరీ హైదరాబాద్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రందాలయ సంస్థల చైర్మన్ రియాజ్ చంద్రమౌళికి పురస్కారాన్ని అందజేశారు.

గంజాయిని పట్టుకున్న పోలీసులు

మహదేవపూర్ రూరల్/మహదేవపూర్, ఆగస్టు 12 : మండలంలోని మేడిగడ్డ బ్యారేజీ అంతరాష్ట్ర వంతెన వద్ద 415 గ్రాములు గంజాయిని మహదేవపూర్ పోలీసులు సోమవారం పట్టుకున్నారు. ఈ మేరకు సీఐ పోలీస్‌స్టేషన్‌లో పలు వివరాలు వెల్లడించారు. మహరాష్ట్ర నుంచి బైక్ మీద తెలంగాణ గంజాయి తీసుకువస్తున్నారన్న సమాచారం మేరకు తనిఖీలు నిర్వహిస్తుండగా టీఎస్ 25ఈ7009 నంబరు గల బైక్‌పై కారుపాక శ్రీనాథ్, జగదీష్ అనే ఇద్దరు వ్యక్తులు గంజాయితో పట్టుబడినట్లు మహదేవపూర్ సీఐ రామచందర్ తెలిపారు. పట్టుకున్న గంజాయితో పాటు బైక్‌ను సీజ్ చేసి ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. ఈ సందర్భంగా మహదేవపూర్ ఎస్సై పవన్ కుమార్, పలిమెల ఎస్సై తమాషా రెడ్డిలను ఆయన అభినందించారు. గంజాయి విక్రయాలకు పాల్పడిన, వినియోగించిన కఠిన చర్యలుంటాయని సీఐ ఈసందర్భంగా హెచ్చరించారు.

బీసీ కులగణన జరిగే వరకు ఎన్నికలు నిర్వహించొద్దు

ములుగు కలెక్టరేట్, ఆగస్టు 12: దేశవ్యాప్తంగా బీసీ కులగణన జరిగే వరకు ఎలాంటి ఎన్నికలు నిర్వహించవద్దని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల రాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన అధికారులకు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి నాయకులు బండి నర్సయ్య, కొక్కుల రాజేందర్, గుంజె శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఉమాచంద్ర శేఖరస్వామి ఆలయంలో పూజలు

మంగపేట, ఆగస్టు 12: శ్రావణ మాసం రెండో సోమవారం సందర్భంగా మంగపేటలో వెలిసియున్న శ్రీ ఉమాచంద్రశేఖరస్వామి దేవాలయంలో అర్చకులు సోమవారం ఉదయం 5 గంటల నుంచి 9 గంటల వరకు గర్భలయంలో గల శివలింగానికి 12 రకాల అభిషేకాలను శాస్త్రోపదేశంగా నిర్వహించారు. అనంతరం మూలవిరాట్‌కు పలు రకాల పూలు, పత్రాలతో సుందరంగా అలంకరించారు. తదుపరి స్వామివారికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకం వంటి ఇత్యాది కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భక్తులకు దైవ దర్శనాలను అర్చకుడు నరేష్‌శర్మ ఆధ్వర్యంలో అర్చకులు గావించి, తీర్థప్రసాదాలను అంధజేశారు. ఈ కార్యక్రమాలలో మండలంలోని తిమ్మంపేట, కోమటిపల్లి, మంగపేట, పోద్మూరు, గంపోనిగూడెం, కమలాపురం, బోరునర్సాపురం తదితర గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమాలలో వ్యాపారులు, మహిళలు, ఉపాధ్యాయ, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

మహదేవపూర్, ఆగస్టు 12 : ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న రెగ్యూలర్, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.తిరుపతి డిమాండ్ చేశారు. మహదేవపూర్ మండలం శాఖ ఆధ్వర్యంలో సోమవారం సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన తిరుపతి మాట్లాడారు. ఆశ్రమ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు సర్వీస్ రూల్స్ సరిగ్గా లేవని, వెట్టిచాకిరీ చేయిస్తున్నారని విమర్శించారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ప్రజావాణిని వినియోగించుకోవాలి

ములుగు కలెక్టరేట్, ఆగస్టు 12: ప్రతీ సోమవారం నిర్వహించే విద్యుత్ ప్రజావాణి కార్యక్రమాన్ని వినియోగదారులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్‌శాఖ డీఈ నాగేశ్వర్‌రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇకనుంచి ప్రతి సోమవారం జిల్లాలోని డివిజన్ ఆఫీస్, ఈఆర్వో, సబ్ డివిజన్ ఆఫీస్, సెక్షన్ ఆఫీస్‌లలో విద్యుత్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించే దిశగా విద్యుత్ ప్రజావాణి జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజలు వినియోగించుకోవాలన్నారు.

పోక్సో కేసులో వ్యక్తికి రెండేళ్ల జైలు శిక్ష

మహదేవపూర్ రూరల్, ఆగస్టు 12 : మండలంలోని సూరారం గ్రామానికి చెందిన ఎనపరెడ్డి అర్జున్ అనే వ్యక్తిపై ఫోక్సో కేసులో రెండు సంవత్సరాల జైలుశిక్ష పడినట్లు ఎస్సై పవన్ కుమార్ సోమవారం తెలిపారు. 2020వ సంవత్సరంలో ప్రేమ పేరుతో ఓబాలికను ఇబ్బందులకు గురిచేయగా బాలిక తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదైనట్లు తెలిపారు. ఈమేరకు సోమవారం నిందితుడు ఎనపరెడ్డి అర్జున్‌కు భూపాలపల్లి కోర్టు రెండు సంవత్సరాల జైలు శిక్షతో పాటు 11వేల జరిమాన విధించినట్లు తెలిపారు.

ఆగి ఉన్న లారీని ఢీకొని వ్యక్తి మృతి

కృష్ణకాలనీ (భూపాలపల్లి), ఆగస్టు 12: నిర్లక్ష్యంగా రోడ్డు పక్కన నిలిపిన లారీని ద్విచక్ర వాహనదారుడు ఢీకొని ఆదివారం రాత్రి మృతి చెందిన ఘటన వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని ఎంఆర్‌ఎఫ్ టైర్ల షోరూం ఎదురుగా భూపాలపల్లి నుంచి పరకాల వైపునకు వెళ్లే మార్గంలో రోడ్డు పక్కనే కాటారం మండలం విలాసాగర్ గ్రామానికి చెందిన షేక్ ఆసిఫ్ అనే వ్యక్తి లారీని నిర్లక్షంగా నిలిపాడు. ఈ క్రమంలో కృష్ణకాలనీకి చెందిన గాండ్ల సంపత్- సునీతల కుమారుడు గాండ్ల సూరజ్ (26) అనే వ్యక్తి తన మంజూర్‌నగర్ వైపునకు ద్విచక్ర వాహనంపై వెళ్తున్నాడు. ఆ సమయంలో ఎదురుగా మరో వాహనం రాగా ఆ వాహనాన్ని తప్పించబోయి రోడ్డు పక్కనే నిలిపి ఉన్న లారీని ఢీకొన్నాడు. దీంతో కిందపడిపోగా తలకు తీవ్రగాయమైనది. స్థానికులు గమనించి వెంట నే మంజూర్‌నగర్‌లోని సింగరేణి ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించి మృత్యువాత పడ్డాడు. మృతుడు అవివాహితుడు. ఈ మేర కు మృతుడి తండ్రి సంపత్ ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుధాకర్ వెల్లడించారు.

బొగ్గు గనులను సింగరేణికి కేటాయించాలి

కాకతీయఖని, ఆగస్టు 12: సింగరేణి మనుగడ కొనసాగాలంటే బొగ్గు గనులు సింగరేణికే కేటాయించాలంటూ హెచ్‌ఎమ్‌ఎస్, టీఎస్‌యూఎస్, ఐఎఫ్‌టీయూ, ఏఐఎఫ్‌టీయూ ఐక్య కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సోమవారం భూపాలపల్లి ఏరియా జీఎం కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఐక్య వేదిక రాష్ట్ర కన్వీనర్ రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ సింగరేణి బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడుదామని, కార్పోరేట్ శక్తుల ను తరిమికొడదామని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దోపిడీలను ఎండగట్టేందుకు ఐక్యంగా పోరాడుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు గట్టయ్య, కృష్ణ, రాములు తదితరులు పాల్గొన్నారు.

మల్హర్‌రావు ఆశయ సాధన కోసం కృషి

మల్హర్, ఆగస్టు 12 : మల్హర్ మండల అభివృద్ధి ప్రదాత బెల్లంకొండ మల్హర్‌రావు ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు అన్నారు. సోమవారం మండలంలోని కొయ్యూర్‌లో బీఆర్‌ఎస్ శ్రేణులు మల్హర్‌రావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహనికి పూలమాల వేసి ఘన నివాళ్లర్పించారు. మాజీ జడ్పీటీసీ గోనె శ్రీనివాస్‌రావు, నాయకులు చెప్యాల రామారావు, రాఘవరెడ్డి, రావుల కల్పన, ఆయూబ్, యాదగిరిరావు, తాజోద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

చిట్యాల, ఆగస్టు 12: మండలంలోని అన్ని గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు వ్యాపారులు, గ్రామస్తులు సహకరించాలని ఎస్సై శ్రావణ్ కుమార్ కోరారు. జిల్లా ఎస్పీ, భూపాలపల్లి డీఎస్పీ, చిట్యాల సీఐ ఆదేశాలతో సోమవారం మండలంలోని చిట్యాల, చల్లగరిగ గ్రామాల్లో వ్యాపారులు, యువకులు, ప్రజా సంఘాల నాయకులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిందితులను త్వరగా గుర్తించులో సీసీ కెమెరాల పాత్రను వివరించారు. ప్రధాన కూడళ్ల, ప్రజా రద్దీ ప్రదేశాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసేందుకు ప్రజలు రావాలని తెలిపారు.

రూ.500 నకిలీ నోటు కలకలం

- ములుగులో గుర్తించిన బ్యాంకు సిబ్బంది

ములుగు, ఆగస్టు 12: జిల్లాకేంద్రంలో నకిలీ రూ.500 నోటు గుర్తింపు చర్చనీయాంశమైంది. ఓ ఎరువులు, విత్తనాల దుకాణంలో పనిచేస్తున్న గుమస్తా స్థానిక ఎస్‌బీఐ బ్రాంచిలో రూ.3లక్షల 50వేల నగదును డిపాజిట్ చేసేందుకు సోమవారం వెళ్లాడు. కరెన్సీని లెక్కిస్తున్న క్రమంలో అందులో ఓ రూ.500ల నోటు నకిలీదిగా బ్యాంకు సిబ్బంది గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగా సదరు గుమస్తాను వారు విచారించారు. ఎరువులు, విత్తనాలు విక్రయించగా వచ్చిన డబ్బులలోనే నకిలీ నోటు ఉన్నట్లు నిర్ధారించుకున్నారు. కాగా, ఈ ఒక్క నోటు వెలుగులోకి వచ్చింది కానీ మార్కెట్‌లో ఇంకెంత నకిలీ కరెన్సీ చెలామణి అవుతోందో...? అనే అనుమానాలను స్థానిక వ్యాపారులు, ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.

గుండెపోటుతో వీవోఏ మృతి

వాజేడు, ఆగస్టు 12: సెర్ప్‌లో వీవోఏగా పనిచేస్తున్న గుగ్గిళ్ల ప్రసాద్(42) గుండెపోటుతో సోమవారం మృతిచెందాడు. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని ధర్మవరంకు చెందిన ప్రసాద్‌కు సోమవారం ఉదయం చాతిలో నొప్పిగా అనిపించడంతో ఆస్పత్రికి వెళుతున్న సమయంలో నొప్పి తీవ్రతరం అయింది. ఈ క్రమంలో 108కు సమాచారం ఇవ్వడంతో జగన్నాథపురం నుంచి అంబులెన్స్‌లో వరంగల్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడ పరిస్థితి విషమించి మృతిచెందాడు. మృతుడికి భార్య, కూతురు, కొడుకు ఉన్నారు. మృతుడు మండలంలోని అందరికి సుపరిచితుడు కావడంతో ఆయన మృతి పట్ల పలువురు సంతాపం తెలియజేశారు. స్వగ్రామం ధర్మవరంలో విషాధచాయలు అలుముకున్నాయి.

ఓపెన్ టెన్త్, ఇంటర్‌లో అడ్మిషన్లు ప్రారంభం

ములుగు కలెక్టరేట్, ఆగస్టు 12: 2024-25 విద్యాసంవత్సరానికిగాను తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఓపెన్‌స్కూల్ ద్వారా టెన్త్, ఇంటర్‌లో ప్రవేశం కోసం జిల్లాలోని ఆసక్తి ఉన్న అభ్యర్థులు అడ్మిషన్ పొందాలని ములుగులోని కాకతీయ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు యేషబోయిన సాంబయ్య సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. చదువు మధ్యలో మానేసినవారు, ఎలాంటి విద్యార్హతలు లేనివారు ఓపెన్ టెన్త్, పదోతరగతి పాసైనవారు ఇంటర్ పరీక్షలు రాసుకుని విద్యార్హతలు పెంపొందించుకోవచ్చని అన్నారు. ఆసక్తి ఉన్న వారు 8978916637 9505478073 సెల్ నంబర్లను సంప్రదించాలని ఆయన సూచించారు.

ఉరి వేసుకొని మహిళ ఆత్మహత్య

మహాముత్తారం, ఆగస్టు12: మండలంలోని కొర్లకుంట గ్రామానికి చెందిన లెక్కల శిరిష(28) సోమవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రెండేళ్ల క్రితం భర్త అనారోగ్యంతో చనిపోవడంతో తల్లి వద్ద కొర్లకుంట గ్రామంలో ఉంటోంది. కుమారుడికి గుండెలో రంధ్రం ఉండడంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. దీంతో మనస్థాపం చెంది ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతురాలి తండ్రి రాజబాబు ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ మోహన్‌రెడ్డి సంఘటనా స్థలాన్ని పరిశీలించి, శవాన్ని పోస్టుమార్టానికి తరలించినట్లు ఎస్సై మహేంద్రకుమార్ తెలిపారు.

గంజాయి రవాణాదారుడి అరెస్ట్

కృష్ణకాలనీ (భూపాలపల్లి), ఆగస్టు 12: గంజాయి రవాణాదారుడిని అరెస్ట్ చేసి రిమాండ్ తరలించినట్లు భూపాలపల్లి ఎస్సై ప్రసాద్ వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం పట్టణంలోని 5 ఇంక్లైన్ సమీపంలో వాహనాల తనిఖీ చేస్తుండగా ములుగు జిల్లా వెంకటాపూర్ గ్రామానికి చెందిన ఎండీ పర్వేజ్‌ఖాన్ అనే వ్యక్తి అనుమానస్పదంగా కనిపించాడన్నారు. దీంతో అతడిని అదుపులోకి తీసుకోగా అతడి వద్ద ఒక కేజీ 300 గ్రాముల గంజాయి దొరికిందన్నారు. అట్టి గంజాయి విలువ రూ.32,500 వరకు ఉంటుందని స్పష్టం చేశారు. భూపాలపల్లి పట్టణంతో పాటు పరిసర ప్రాంతాలకు సరఫరా చేసేందుకు తీసుకవస్తున్నట్లు అంగీకరించగా అతడిపై కేసు నమోదు చేసి రిమాండ్ తరలించినట్లు ఎస్సై వెల్లడించారు. గంజాయి రవాణా చేసిన వివరాలు తెలిసిన వారు తమకు సమాచారం అందించాలని ఎస్సై కోరారు.

విద్యార్థులకు సైన్స్ పరిజ్ఞానం అవసరం

భూపాలపల్లిటౌన్, ఆగస్టు 12: విద్యార్థులకు చదువుతోపాటు సైన్స్ సహజ పరిశీలన ఎంతో అవసరమని జిల్లా సైన్స్ అధికారి బర్ల స్వామి అన్నారు. సోమవారం ఎల్‌ఈడీ బల్బ్స్, ట్యూబ్‌లైట్స్ తయారీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్వామి హాజరై మాట్లాడారు. సైన్స్‌లేనిది ప్రపంచం లేదన్నారు. సైన్స్ లేని ప్రపంచాన్ని ఊహించుకోవడం కష్టమన్నారు. ఎల్‌ఈడీ బల్బ్స్, ట్యూబ్‌లైట్స్ తయారీ కార్యక్రమం ద్వారా విద్యార్థులు ఎంతో నేర్చుకున్నారని తెలిపారు.

గుండ్లకర్తిలో వైద్యశిబిరం

మొగుళ్లపల్లి, ఆగస్టు 12: మండలంలోని గుండ్లకర్తి గ్రామంలో సోమవారం డాక్టర్ నాగరాణి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ నాగరాణి గ్రామంలోని 48 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. శిబిరంలో పల్లె దవాఖానా వైద్యాధికారి యాస్మిన్, సూపర్‌వైజర్ జమున, హెల్త్ అసిస్టెంట్ భిక్షపతి, ఏఎన్‌ఎంలు సులోచన, భాను, ఆశాలు పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ అందజేత

మల్హర్, ఆగష్టు 12 : మండలంలోని వల్లెంకుంట గ్రామానికి చెందిన గడ్డం హర్షన్‌కు రూ 2.50 లక్షల ఎల్‌ఓసీ బాధిత కుటుంబ సభ్యుడికి సోమవారం అందించారు. హర్షన్ మెడ నరాలకు సంబంధించిన వ్యాధితో నిమ్స్‌లో చికిత్స పొందుతున్నాడు. వైద్య ఖర్చుల నిమిత్తం మంత్రి శ్రీధర్‌బాబు కోరగా రూ 2.50లక్షల ఎల్‌వోసీ మంజూరు చేయించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా హర్షన్ కుటుంబ సభ్యులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

గ్రామాల్లో జల్ జీవన్ మిషన్ బృందాల తనిఖీలు

కాటారం, ఆగస్టు 12:మండలంలోని కాటారం, గుమ్మళ్లపల్లి, నస్తూరుపల్లి, రేగులగూడెం తదిత గ్రామాల్లో జల్ జీవన్ మిషన్ బృందాలు సోమవారం తనిఖీలు చేపట్టాయి. కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వ శాఖ గ్రామాల్లో ఇళ్లు, విద్యాసంస్థలకు తాగునీటి సరఫరా, నాణ్యతపై తనిఖీలు చేపడుతు న్న క్రమంలో మండలంలోని పలు గ్రామాల్లోనూ తనిఖీలు చేపట్టారు. వెంకటేశం నేతృత్వంలోని బృందసభ్యులు కిట్ల సాయంతో నీటిని పరీక్షించారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో తాగునీటి సరఫరా, నాణ్యతను పరిశీలించారు. గ్రామాల్లో కొందరి ఇళ్లకు వెళ్లి తాగు నీటి సరఫరా, నీళ్లు ఎలా ఉంటున్నాయని ఆరా తీశారు. కార్యక్రమంలో వైద్యాధి కారి డాక్టర్ మౌనిక, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రాజశేఖర్, జీపీ కార్యదర్శులు సమీర్‌ఖాన్, సురేష్, కృష్ణవేణి, అపర్ణ తదితరులు ఉన్నారు.

చికిత్స పొందుతూ గ్రామీణ వైద్యుడి మృతి

చిట్యాల, ఆగస్టు 12: కడుపునొప్పి భరించలేక పురుగుల మందుతాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన గ్రామీణ వైద్యుడు సోమవారం మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని జడల్‌పేట శివారు భీష్మనగర్‌కు చెందిన బండారి ప్రభాకర్ (41) జూకల్లు గ్రామంలో గ్రామీణ వైద్యుడిగా పనిచేస్తు కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. కాగా కొంత కాలంగా తీవ్ర కడుపునొప్పితో బాధపడుతున్నట్లు తెలిపారు. ఆదివారం ఆర్‌ఎంపీ, పీఎంపీ వైద్యుల ఈసీ సభ్యుల సమావేశానికి హాజరైన ప్రభాకర్ అనంతరం గ్రామ శివారులో పురుగుల మందుతాగి ఇంటికి చేరుకుని కుటుంబ సభ్యులకు విషయం చెప్పి కింద పడిపోయాడు. గ్రామస్తుల సహాయంతో కుటుంబ సభ్యులు హన్మకొండ జిల్లా పరకాలలోని ప్రయివేటు ఆస్పత్రి, అక్కడి నుంచి హన్మకొండలోని మరో ఆస్ప త్రిలో చేర్పించారు. ప్రభాకర్ ఆరోగ్య పరిస్థితి విషమించి మృతి చెందాడు. మృతుడికి భార్య రజిత కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రావణ్‌కుమార్ తెలిపారు.

సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

- గిరిజన దర్బార్‌లో ఐటీడీఏ పీవో చిత్రామిశ్రా



ఐటీడీఏ గిరిజన దర్బార్‌లో పీవోకు వినతి పత్రం అందిస్తున్న గిరిజనులు

ఏటూరునాగారం రూరల్, ఆగస్టు 12: గిరిజనులు తమ దృష్టికి తీసు కొస్తున్న సమస్యలను త్వరిగతిన పరిష్కరించేలా సెక్టోరియల్ అధికారులు కృషి చేయాలని ఐటీడీఏ పీవో చిత్రామిశ్రా అన్నారు. సోమవారం మండ లకేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయంలో జరిగిన గిరిజన దర్బార్‌లో పీవో గిరిజనుల వద్ద నుంచి వినతులు స్వీకరించారు. గిరిజన దర్బార్‌లో మొ త్తం 31 మంది గిరిజనులు తమ సమస్యలను పీవో దృష్టికి తీసుకెళ్లారు. గత కొన్ని సంవత్సరాలు పోడుభూమిని సాగుచేసున్నానని, ఆ భూమికి హక్కు పత్రాలు కల్పించాలని ఖానాపురం మండలం గోమటపల్లి తండా కు చెందిన భూక్య లకుపతి పీవోకు వినతిపత్రం అందించారు. తనకు ఉద్యోగం ఇప్పించాలని వెంకటాపూర్ మండలం ఎదిర గ్రామానికి చెంది న సాయి లక్ష్మి పీవోకు మొరపెట్టుకుంది. నిట్‌లో సీట్ సాధించిన అబ్బా యికి ఆర్థిక సహాయం అందించాలని గంగారం మండలం జంగాలపల్లి గ్రామానికి చెందిన అతడి తండ్రి బానోతు నాయక్ పీవోకు వినతి పత్రం సమర్పించారు. అదేవిధంగా గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేసి రోడ్ల నిర్మాణాలను చేపట్టాలని కోరుతూ మంగపేట మం డలం రాజుపేటకు చెందిన సుశీల పీవోకు వినతి పత్రం అందించారు. ఇంకా పలువురు తమ సమస్యలపై వినతిపత్రాలు అందించారు. కార్య క్రమంలో డీడీ పోచం, ఈఈ వీరభద్రం, జీసీసీ డీఎం ప్రతాప్‌రెడ్డి, డిప్యూ టీ డీఎంహెచ్‌వో క్రాంతికుమార్, తదితరులు పాల్గొన్నారు.